www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం, 18.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 217

# ఆదాయం కావాలి..!!

- రుణమాఫీ కోసం రూ.32,000 కోట్ల నిధులు ఎలా?
- రాష్ట్ర పరిస్థితులు చక్కబడాలంటే నిధులు అవశ్యం
- రైతాంగం, విద్యారంగం సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- నేడు రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు!
- ఎపి, తెలంగాణ ఆస్తులు, బకాయిల వివాదాలపైనా చర్చ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

ఒకవైపు కొత్త విద్యా సంవత్సరం, మరోవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభం.. ఇంకోవైపు ఇచ్చిన హామీల అమలు.. వెరసి తెలంగాణ సర్కారుకు భారీగా నిధులు కావాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో నెలకొన్న అపరిష్కృత పనులు పూర్తి కావాలన్నా కొత్త ప్రభుత్వ ఖజానా నిండుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇటీవల సమీక్షల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానంగా ఆదాయ వనరులే లక్ష్యంగా సమాలోచనలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు కచ్చితంగా నెరవేర్చాలని ఆయన భావిస్తున్నారు. నేడు జరగబోయే మంత్రి మండలి సమావేశంలోనూ ఇవే అంశాలు ప్రధాన ఏజెండాగా చర్చించే అవకాశం కనిపిస్తోంది.

రాష్ట్ర కేబినెట్ సమావేశం నేడు సచివాలయంలో జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ప్రభుత్వ శాఖలు వివిధ అంశాలపై వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదేళ్లు పూర్తి కానున్నందున, పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూలు 9, 10లోని వందకుపైగా ఆస్తుల విభజన, హైదరాబాద్లో ఏపీకి కేటాయించిన భవనాల స్వాధీనం, బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ కేబినెట్ ముందు పెట్టనుంది.

మిగతా 2లో



# రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలే ఉంది

- సాయిల్ (భూమిపుత్రుడు) పుస్తకావిష్కరణ
- బీఆర్ఎస్ అధినేత కెసీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలి ఉందని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమిపుత్రుడు) పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని ప్రశంసించారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, మిగతా 2లో

# 48 గంటల్లో పోలింగ్ శాతం కచ్చితంగా వెల్లడించాలి

- సుప్రీం కోర్టు ఆదేశం
- ఈసీ స్పందన కోరిన అత్యున్నత ధర్మాసనం
- ఏడీఆర్ పిటిషన్ నేపథ్యంలో సుప్రీంలో కీలక విచారణ



**విశాల భారతి,నేషనల్ బ్యూరో:**

పోలింగ్ ముగిసిన 48 గంటల్లోనే పోలింగ్ కేంద్రాలవారీగా ఓటింగ్ శాతాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ప్రచురించేలా చూడాలని సుప్రీంకోర్టులో దాఖలైన విషయం పిటిషన్ను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారించింది. దీనిపై వారం రోజుల్లోగా స్పందనను తెలియజేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై మే 24న మళ్లీ

మిగతా 2లో



## సుస్థిర తెలంగాణకు కట్టుబడి ఉన్నాం

- పర్యావరణహిత, జీరో కార్బన్ లక్ష్యంగా నిర్మాణ రంగం ఉండాలి
- కర్బన ఉద్గారాలను తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- సుస్థిర నిర్మాణ రంగ అభివృద్ధికి ఐజిబిసి సేవలు కీలకం
- ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షోలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్
- హైటెక్స్ లో మొదలైన మూడు రోజుల ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో
- మే 19న ముగియనున్న గ్రీన్ ప్రాపర్టీ షో

వివరాలు రియల్ టాక్ 3లో

# నా కొడుకుని మీకు అప్పగిస్తున్నా..

- నాకు తోడున్నట్లే.. రాహుల్ కు కూడా అండగా ఉండండి
- రాయ్ బరేలీ ప్రజలకు విజ్ఞప్తి చేసిన సోనియా గాంధీ
- ఇందిరా గాంధీ పాఠాలే నా కొడుకు, బిడ్డకు నేర్పించానని వెల్లడి
- రాయ్‌బరేలీ నా కుటుంబం... అమేథీ కూడా నా ఇల్లు అని వ్యాఖ్య



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

రాయ్ బరేలీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న సోనియా గాంధీ.. తన కుమారుడు రాహుల్ గాంధీని మీ చేతుల్లో పెడుతున్నా, వాడు మిమ్మల్ని నిరాశపర్చడంటూ అక్కడి ఓటర్లకు తెలిపారు. గతంలో తనకు అండగా నిలిచినట్లే ఇకపై తన కుమారుడికి కూడా అండగా నిలవాలని సోనియా ఓటర్లను కోరారు. రాహుల్ మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపర్చడంటూ సోనియా వారికి హామీ ఇచ్చారు.

లోక్ సభ ఎన్నికలు ఐదో దశకు చేరుకున్నాయి. ఈ నెల 20న పలు రాష్ట్రాల్లో ఐదో దశ పోలింగ్ జరగబోతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న రాహుల్ గాంధీని ఇవాళ ఆయన తల్లి సోనియా గాంధీ రాయ్ బరేలీ ఓటర్లకు పరిచయం చేశారు. గతంలో తనను పలుమార్లు గెలిపించిన రాయ్ బరేలీ ఓటర్లకు ఈ మేరకు విజ్ఞప్తి చేసేందుకు సోనియా అక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ, రాయ్‌బరేలీ ప్రజలు తనకు నేర్పిన పాఠాలే తాను రాహుల్, ప్రియాంకలకు నేర్పానని సోనియా గాంధీ తెలిపారు. అందరినీ గౌరవించడం, బలహీనులను రక్షించడం, మిగతా 2లో

# 17 బ్లాక్ స్పాట్స్‌లలో రోడ్డు ప్రమాదాలు



- నివారణకు చర్యలు తీసుకోవాలి
- రీజినల్ రింగ్ రోడ్డు పనులను వేగవంతం చేయాలి
- భారీ వర్షాల దృష్ట్యా.. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు 2లో

# కేజ్రీవాల్ ఇంటికి ఫోరెన్సిక్ టీమ్

- స్వాతితో సీన్ రీకన్స్ట్రక్షన్
- బీజేపీ కుట్ర అంటూ ఆప్ ఎదురుదాడి
- కేజ్రీవాల్ డ్రాయింగ్ రూమ్‌ను పోలీసులు పూర్తి మ్యాపింగ్ చేస్తున్నారని ఆరోపణలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్పై జరిగిన దాడి కేసులో ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి వెళ్లారు. వారితో పాటు ఫోరెన్సిక్ సిబ్బంది కూడా ఉన్నారు. కేజ్రీవాల్ నివాసంలో ఉన్న డ్రాయింగ్ రూమ్‌ను పోలీసులు పూర్తి మ్యాపింగ్ చేస్తున్నారని, ఘటనపై ఆరా తీస్తున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో స్వాతి మాలీవాల్ కూడా అక్కడే ఉన్నారు. దాడి ఘటనకు సంబంధించి సీన్ రీకన్స్ట్రక్షన్ చేసినట్లు తెలుస్తోంది.





### బీజేపీ కుట్ర పన్నింది: ఆతిశీ

మరోవైపు, ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్పై జరిగిన దాడి కేసు నేపథ్యంలో ఆ పార్టీ సంచలనలు ఆరోపణలు చేసింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను ఇరికేంచేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించింది. స్వాతీ మాలీవాల్పై దాడి ఘటన నిరాధారమైందని ఢిల్లీ మంత్రి ఆతిశీ అన్నారు. అపాయింట్‌మెంట్ లేకుండానే సీఎం నివాసానికి స్వాతి మాలీవాల్ వచ్చారని తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్‌పై ఆరోపణలు చేయడమే ఆమె ఉద్దేశమని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను కలవాలని స్వాతి పట్టుబట్టగా, ఆయన బిజీగా ఉన్నారని బిభవ్ కుమార్ చెప్పారన్నారు ఆతిశీ. ఆమె అరుస్తూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారని ఆతిశీ వివరించారు. తనను దారుణంగా కొట్టారని స్వాతి ఆరోపించారని, అయితే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియోలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని తెలిపారు. బిభవ్ కుమార్‌పై స్వాతి బెదిరింపులకు దిగినట్లు కనబడుతోందని, మిగతా 2లో

# వాళ్లొస్తే మళ్లీ టెంట్‌లోకి బాలరాముడు..

- రామ మందిరాన్ని బుల్డోజర్లతో కూలుస్తారేమో?
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపణలు
- బుల్డోజర్ ఎక్కడ నడిపించాలో యోగి వద్ద ట్యూషన్ తీసుకోవాలని వ్యాఖ్య
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని బారాబంకీలో మోదీ ఎన్నికల ప్రచారం




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ అధికారంలోకి వస్తే బాలరాముడిని మళ్లీ టెంట్‌లోకి పంపుతారని, అయోధ్య నూతన ఆలయంపైకి బుల్డోజర్లు పంపిస్తారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బుల్డోజర్ ఎక్కడ నడిపించాలి, ఎక్కడ నడిపించకూడదో యోగి ఆదిత్యనాథ్ దగ్గర ట్యూషన్ తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బారాబంకీలో శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, ఈ వ్యాఖ్యలు చేశారు.

### దేశానికే కాదు ప్రపంచానికి తెలుసు

కొత్త ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, యువత కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకోనుందని మోదీ చెప్పారు. అందుకోసం ప్రజల ఆశీస్సులు తీసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం మిగతా 2లో

# ఆదాయం కావాలి..!!

**మొదటిపేజీ తరువాయి**

ఏపీతో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

### రైతు రుణమాఫీపై సీఎం స్పెషల్ ఫోకస్

రైతు రుణమాఫీపై కూడా మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున, ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సీఎం చెబుతున్న నేపథ్యంలో దానికోసం నిధుల సమీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంతో పాటు విధివిధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

### ఆదాయ వనరులు.. పంటల కొనుగోళ్లు..

రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ, ప్రత్యామ్నాయ, నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, తదితర శాఖలతో సమావేశం నిర్వహించి, బడ్జెట్ అంచనాల మేరకు ఆదాయాన్ని సాధించాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లపై కూడా కేబినెట్ సమీక్షించనుంది. ధాన్యం సేకరణ వేగం పెంచడానికి అవసరమైన ప్రణాళిక, అకాల వర్షాలతో తడిసిన ధాన్యం వంటివి చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్లో చర్చ జరగనుంది. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

### విద్యా సంవత్సరం సన్నాహాలపై చర్చ

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన మధ్యంతర నివేదికలపై చర్చించి మరమ్మతులపై ఏం చేయాలో నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి సన్నాహాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యునిఫాంల పంపిణీ, విద్యా సంస్థల్లో వసతులపై చర్చించనున్నారు. పాఠశాల, కళాశాల, ఉన్నత విద్యా శాఖలు, ఇంటర్ బోర్డు వివిధ అంశాలపై నివేదికలు సిద్ధం చేశాయి.

# రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలే ఉంది

**మొదటిపేజీ తరువాయి**

రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావ వ్యాప్తితో ఉద్యమం ఉధృతమైందని గుర్తు చేస్తూ మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరాన్ని గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికి కాంగ్రెస్ సర్కారు తిరోగమన దిశగా ఆలోచించడాన్ని కేసీఆర్ తప్పుబట్టారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పరిపాలన చేశామని ఈ సందర్భంగా కేసీఆర్ తన పాలన మజిలీలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, బాలమల్లు, శరత్ పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ ఇంటికి ఫోరెన్సిక్ టీమ్

**మొదటిపేజీ తరువాయి**

దాన్ని బట్టి ఆమె ఆరోపణలు నిరాధారమైనవని తెలుస్తోందని అన్నారు. కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు స్వాతిని పావుగా బీజేపీ మార్చుకుందని ఆరోపించారు. స్వాతీ మాలీవాల్‌పై బిభవ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.

### ఆప్ యూటర్న్ : స్వాతి

తనపై దాడి జరిగిన విషయాన్ని అంగీకరించిన ఆమ్ ఆద్మీ పార్టీ, ఇప్పుడు యూటర్న్ తీసుకుందని స్వాతీ మాలీవాల్ తెలిపారు. గూండాల ఒత్తిడికి లొంగిపోయిందని ఆరోపించారు. "ఆ గూండా 'నన్ను అరెస్టు చేస్తే అన్ని రహస్యాలు బయటపెడతాను' అని పార్టీని బెదిరిస్తున్నాడు. అందుకే అతడి ఒత్తిడికి తలొగ్గి నాపై విమర్శలు చేస్తున్నారు. మహిళల కోసం ఒంటరిగా పోరాడుతున్నాను. నా కోసం కూడా పోరాడతాను. సమయం వచ్చినప్పుడు నిజం బయటకు వస్తుంది" అని స్వాతి ట్వీట్ చేశారు. మరోవైపు, స్వాతీ మాలీవాల్‌పై దాడి కేసులో ఉచ్చు బిగుసుకుపోవడం వల్ల ఆప్ తీవ్ర భయాందోళనలకు గురై నిస్సహాయ స్థితిలో ఉందని దిల్లీ బీజేపీ ఆరోపించింది. "మొత్తం ఘటనపై కేజ్రీవాల్ మౌనం వహించడం ఆప్ ఒక గూండాను కాపాడుతోందని సూచిస్తుంది. బిభవ్ కుమార్‌పై ఉచ్చు బిగుస్తోంది కేజ్రీవాల్ కూడా అనుమానానికి గురవుతున్నారు" అని బీజేపీ దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఈ విషయంలో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నా కొడుకుని మీకు అప్పగిస్తున్నా..





**మొదటిపేజీ తరువాయి**

ప్రజల హక్కుల కోసం అన్యాయంపై పోరాడడం వంటివి రాహుల్ కు తాను నేర్పానన్నారు. భయపడొద్దు.. ఎందుకంటే మీ పోరాట మూలాలు, సంప్రదాయాలు చాలా లోతైనవని రాయ్ బరేలీ ఓటర్లతో సోనియా వ్యాఖ్యానించారు. తనకు వరుస విజయాలు అందించినందుకు రాయ్ బరేలీ ఓటర్లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 2004 నుంచి వరుసగా రాయ్ బరేలీలో పోటీ చేసి గెలుస్తున్న సోనియా గాంధీ.. అనారోగ్యం, వృద్ధాప్య కారణాలతో ఈసారి అక్కడ పోటీ నుంచి తప్పుకొని రాజ్యసభకు వెళ్లారు. తాను వదిలేసిన గాంధీల కంచుకోట రాయ్ బరేలీలో కుమారుడు రాహుల్ గాంధీని బరిలోకి దింపారు. ఇక్కట తొలుత ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని భావించినా ఇప్పటికే కుటుంబ పార్టీగా తమపై ఉన్న విమర్శలు నిజం చేయకూడదనే ఉద్దేశంతో దూరంగా ఉండిపోయారు. దీంతో గత ఎన్నికల్లో అమేథీ నుంచి ఓడిన రాహుల్.. ఈసారి తన సిట్టింగ్ సీటు కేరళలోని వాయనాడ్ తో పాటు రాయ్ బరేలీలో పోటీ చేస్తున్నారు.

### ఎప్పటికీ మీతోనే ఉంట : రాహుల్ గాంధీ

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు.

ఆయన మాట్లాడుతూ.. 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు.

## 48 గంటల్లో పోలింగ్ శాతం
# కచ్చితంగా వెల్లడించాలి

**మొదటిపేజీ తరువాయి**



విచారణ జరుపుతామని తెలిపింది. ప్రతీ పోలింగ్ కేంద్రంలో పోల్ అయిన ఓట్ల సంఖ్యను విడివిడిగా ఫారం17 సి పార్ట్ 1 స్కాన్డ్ ప్రతుల రూపంలో పొందుపరిచేలా చేయాలని, ఈమేరకు ఈసీకి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఏడీఆర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ముగిసినా, పోలైన ఓట్ల సంఖ్యను 11 రోజుల తరవాత ఏప్రిల్ 30న ప్రచురించారు. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ పోలింగ్ శాతాన్ని నాలుగు రోజుల తరవాత అందుబాటులో ఉంచారు. పోలింగ్ రోజున ఎన్నికల సంఘం వెల్లడించిన ఓటింగ్ శాతం కన్నా అయిదారు శాతం ఎక్కువగా ఏప్రిల్ 30న గణాంకాలు కనిపించాయి. దీనిపై అనుమానాలు తలెత్తుతున్నాయని ఏడీఆర్ తమ పిటిషన్‌లో పేర్కొంది.

ఇటీవల, దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ శాతం గణాంకాలను మరింత పారదర్శకంగా వెల్లడించాలని పౌర సంఘం సభ్యుల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. 4,000 మందికి పైగా సంతకాలతో కూడిన లేఖను సమర్పించింది. మొదటి రెండు దశల ఎన్నికలకు సంబంధించి వెల్లడించిన గణాంకాల్లో హెచ్చుతగ్గులను లేఖలో ముఖ్యంగా హైలైట్ చేసింది.

ప్రాథమిక అంచనాలు, తర్వాత సవరణ లెక్కల్లో వ్యత్యాసాలు ఉన్నాయని పౌర సంఘం సభ్యుల బృందం లేఖలో తెలిపింది. ఇది ఎన్నికల ప్రక్రియ కచ్చితత్వం, పారదర్శకతకు సంబంధించి ప్రజల్లో సందేహాలు, ఆందోళనలను రేకెత్తించిందని పేర్కొంది. దేశంలో జరిగే తదుపరి దశ ఎన్నికలు ముగిసిన 48 గంటల్లోగా నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల సంఖ్యను బహిరంగంగా వెల్లడించాలని కోరింది

## వాళ్లొస్తే మళ్లీ టెంట్‌లోకి
# బాలరాముడు..

**మొదటిపేజీ తరువాయి**



హ్యాట్రిక్ కొట్టనుందని మొత్తం దేశానికే కాదు ప్రపంచానికి తెలుసు అని అన్నారు. ఒకవైపు దేశ ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమి పనిచేస్తుంటే, మరోవైపు దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండి కూటమి ఎన్నికల్లో పోటీ చేస్తోందని మోదీ విమర్శించారు. ఈ ఎన్నికల తర్వాత వారి కూటమి పేకమేడలా కూలిపోతుందని విమర్శించారు.

"శ్రీరామనవమి రోజున రామమందిరంపై ఎస్పీకి చెందిన ఓ సీనియర్ నేత అనుచిత వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పును మార్చాలని కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ రెండు పార్టీలకు కుటుంబం, అధికారమే ప్రథమ ప్రాధాన్యం. దేశంలో స్వాతంత్ర్యోద్యమం జరుగుతున్నప్పుడు దేశవిభజన మాట వినిపించేది. ప్రతి ఒక్కరు దేశ విభజన జరిగే పని కాదనేవారు. కానీ అయిందా లేదా? వారు (కాంగ్రెస్ నేతలు) చేశారా? లేదా? వారు (కాంగ్రెస్ నేతలు) ఎంతవరకైనా వెళ్తారు. వారి ట్రాక్ రికార్డ్ ఆ విధంగా ఉంది" అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు.

### ఆ భయంతోనే..

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు మోదీ. అమేఠీలో ఆయన పోటీ చేసే సాహసం చేయరని తాను ముందే ఊహించానని, ఇప్పుడు అదే నిజమైందని ఎద్దేవా చేశారు. మరోవైపు, తాను మూడోసారి ప్రధాని అయ్యాక జవహర్‌లాల్ నెహ్రూ స్థాయికి ఎదుగుతాననే భయంతో ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారని తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆరోపించారు మోదీ. దాంతోపాటు దేశంలో సంపద సృష్టికర్తలను గౌరవించాలని కోరారు. "కార్మికులు మాదిరిగానే సంపద సృష్టికర్తలను దేశంలో గౌరవించాలని నేను ఎర్రకోట నుంచి చెబుతూనే ఉన్నాను. విజయం సాధించిన వారు ప్రసిద్ధి చెందాలి. భారతీయ కంపెనీలు విదేశాల్లో ఎందుకు అభివృద్ధి చెందకూడదు? ఎవరైనా దేశానికి ద్రోహం చేసి ఉంటే ఉరితీయాలి. అన్యాయంగా వ్యవహరిస్తే ఉరితీయాలి. కానీ సంపద సృష్టికర్తలను గౌరవించాలి. అందుకే నేను కూడా గౌరవిస్తాను" అని మోదీ తెలిపారు.

# 17 బ్లాక్ స్పాట్స్‌లలో రోడ్డు ప్రమాదాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న దృష్ట్యా.. రాష్ట్ర రహదారుల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వర్షాలవల్ల దెబ్బతింటున్న రహదారుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమావేశం నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. టీఆర్&బి స్పెషల్ సెక్రెటరీ విజయేందిరబోయి, ఈఎన్సీ ఐ. గణపతిరెడ్డి, రీజినల్ ఆఫీసర్, NHAI (National Highways authority of India) రీజినల్ ఆఫీసర్ రజాక్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా తీసుకోవల్సిన అత్యవసర చర్యపై చర్చించారు.

హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారులపై నిత్యం జరుగుతున్న ప్రమాదాల వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నందున తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఈ రహదారిపై 17 బ్లాక్ స్పాట్స్ లను గుర్తించినందున.. వాటివద్ద తగు చర్యలు చేపట్టి ప్రమాదాలు అరికట్టాలని అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఇతర జాతీయ రహదారుల నిర్మాణ పనుల స్థితిగతులపై NHAI (National Highways authority of India) మరియు రాష్ట్ర రాహదారుల శాఖ అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.

"రీజినల్ రింగ్ రోడ్డు" ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం 2021లో మంజూరీ చేసినప్పటికి.. ఇప్పటికీ నిర్మాణం మొదలుకాకపోవడం వల్ల రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సగ భాగం ఆవరించి ఉండే రీజినల్ రింగ్ రోడ్డు లాంటి ప్రతిష్టాత్మకమైన నిర్మాణాల్లో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేస్తే రాష్ట్రం అభివృద్ధి బాటపడుతుందని అన్నారు. యుటిలిటీ ఛార్జీలు చెల్లించమని గతప్రభుత్వం లేఖ రాసినందువల్ల ప్రాజెక్టు ఆగిపోయే ప్రమాదం ఏర్పడితే తాను, ముఖ్యమంత్రి స్వయంగా 363.43 కోట్ల రూపాయల యుటిలిటీ ఛార్జీలను చెల్లిస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్ని, ప్రధాని నరేంద్ర మోదీకి కలిసి లేఖ ఇవ్వడంతో పాటు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తే.. తామే (కేంద్ర ప్రభుత్వమే) యుటిలిటీ ఛార్జీలను చెల్లిస్తామని గడ్కరీ ఆమోదం తెలిపారని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

"రీజినల్ రింగ్ రోడ్డు" ను NHAI (National Highways authority of India) ఉత్తర భాగానికి 161 కిలోమీటర్లు, దక్షిణ భాగానికి 190 కిలోమీటర్లు.. మొత్తంగా 351 కిలోమీటర్లుగా మంజూరీ చేసింది. ప్రస్తుతం పనులు జరుగుతున్న ఉత్తర భాగం సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ గ్రామం (తిమ్మాపూర్) నుంచి ప్రారంభమయ్యి.. చౌటుప్పల్ వద్ద దక్షిణ భాగానికి కలుస్తుంది. ఈ ఉత్తర భాగం నిర్మాణం కొరకు (6) ప్యాకెజీలుగా విభజించి భూసేకరణ చేస్తున్న ఈ ప్రక్రియలో ఇప్పటికే దాదాపు 70 శాతం భూసేకరణ పూర్తయ్యిందని, మిగితా 30 శాతం పురోగతిలో ఉందని మంత్రికి అధికారులు వివరించారు. మిగిలిన ఈ 30 శాతంలో నర్సాపూర్ పరిధిలో అటవీశాఖకు సంబంధించిన అంశాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కొన్నిచోట్ల కోర్టు కేసు వివాదాలతో ఉన్న భూవివాదం కారణంగా భూసేకరణ ఆలస్యం జరిగిందని మంత్రికి వివరించారు.

హైదరాబాద్ - విజయవాడ (ఎన్.హెచ్65) జాతీయ రహదారిపై ఉన్న 17 బ్లాక్ స్పాట్స్ కారణంగా రోజు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన తెలిపారు. రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాటను రిపేర్లు చేయాలంటే.. ప్రత్యామ్నాయ రోడ్డు సదుపాయం కల్పించి ప్రయాణికులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేసి పనులు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ఏదైనా పని చేసే విషయంలో లోటుపాట్లు ఉంటే.. స్పెషల్ సెక్రటరీగారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఒకవైపు మనుషుల ప్రాణాలు పోతుంటే.. అధికారిక అనుమతుల పేరిట ఆలస్యం చేస్తే మరింత మంది ప్రాణాలు పోతాయని అన్నారు. అంతేకాదు బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ప్రమాద సూచీకల ఏర్పాటు, అతివేగం కట్టడికి తీసుకోవల్సిన చర్యలు, అవసరం ఉన్నచోట ఆరు లేన్లుగా రోడ్డు విస్తరణ, జంక్షన్ ల అభివృద్ధి, VUP (వెహికిల్ అండర్ పాస్) ల నిర్మాణం, రెండు వైపుల సర్వీస్ రోడ్ల ఏర్పాటు వంటి చర్యలతో బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల్లో ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ సెక్రెటరీ, టీఆర్&బి విజయేందిరబోయి, ఈఎన్సీ ఐ. గణపతిరెడ్డి, NHAI RO (రీజినల్ ఆఫీసర్) రజాక్, సూపరింటెండెంట్ ఇంజనీర్ ధర్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ. పురుషోత్తం, ప్రాజెక్ట్ డైరెక్టర్, హైదరాబాద్, గజ్వేల్, మహబూబ్ నగర్, ఇతర ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ మంత్రి రాజీనామా చేయాలి

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని, ఎంతమంది టచ్ లో ఉన్నారన్నది సమయం వచ్చినప్పుడు చెబుతానని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జగ్గారెడ్డి కూడా సమాధానం చెప్పాలా? అంటూ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఊడిపోయే పతంగి అంటూ ఆయన పేర్కొన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్.. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఏలేటి విమర్శలు చేశారు. ఇటీవల వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నం చేసిన ఓ రైతు పిడుగుపాటుకు మరణించారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత వేసవిలో కూడా ధాన్యంలో తేమ ఉందని అంటున్నారని ఆయన విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వలే ఇప్పుడు కూడా ప్రతి బస్తాపై 3, 4 కిలోలను అదనంగా కాంటా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ బోనస్ ఇచ్చే ప్రభుత్వం కాదని, ఉట్టి బోగస్ ముచ్చట్లు చెప్పే ప్రభుత్వమని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వర్షాకాలం మొదలైందని, రైతు భరోసాకు మార్గదర్శకాలు తయారు చేశారా? అని ఆయన ప్రశ్నించారు. పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. రుణమాఫీ ఇవ్వలేదని రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలులో అంతా అవినీతి జరుగుతోందని, కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆయన ఆరోపణలు చేశారు. ఇది కూడా తొందర్లోనే ఆధారాలతో బయటపెడుతానన్నారు. సివిల్ సప్లయ్ మంత్రిగా ఉత్తమ్ విఫలమయ్యారని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. అవగాహన లేనివారికి ఆ శాఖను కేటాయించారని ధ్వజమెత్తారు. రైస్ మిల్లర్లు.. రైతులకు నేరుగా కాల్ చేసి ధాన్యంలో కొంత కట్ చేస్తున్నామని చెప్పడం దేనికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. రైస్ మిల్లర్లకు అండగా ఉన్నదెవరని ఆయన ప్రశ్నించారు. మంత్రి అండతోనే రైస్ మిల్లర్ల ఓనర్లు రైతులను బెదిరిస్తున్నారని ఆయన ఫైరయ్యారు. సీఎం సినిమా డైలాగులు కాకుండా చేతల్లో చూపించాలన్నారు. రాష్ట్రంలో దోపిడీ విలయ తాండవం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సీఎం అంటున్నారని, కానీ మంచి ధాన్యాన్ని కొనడానికే అనేక సాకులు చెబుతున్నారని ఆయన ఎద్దేవాచేశారు. 30 లక్షల ధాన్యం కొనుగోలు చేశామని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెప్తోందన్నారు.

## తెలంగాణలో పీజీఈసెట్
# పరీక్షలు వాయిదా



TS PGECET

### కన్వీనర్ డాక్టర్ ఏ అరుణ కుమారి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ పరీక్షను పోస్ట్పోన్ చేస్తూ జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది. గ్రూప్ 1, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల నేపథ్యంలో పీజీఈసెట్ పరీక్షా తేదీలను మారుస్తునట్టు ప్రకటించింది. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన పీజీఈసెట్, జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నట్టు ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ వ్యాప్తంగా ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది. గ్రూప్ 1 ఎగ్జామ్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల నేపథ్యంలో పీజీఈసెట్ పరీక్ష తేదీల్లో స్వల్పమార్పులు చేసినట్లు కన్వీనర్ డాక్టర్ ఏ అరుణ కుమారి ప్రకటించారు. ఈ క్రమంలోనే జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన పీజీఈసెట్‌ను జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని, మరింత సమాచారం కోసం ఉన్నత విద్యామండలి వెబ్సైట్‌ను సందర్శించాలని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది.

# ఎమ్మెల్సీ దండె విఠల్ కు ఊరట

### హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ దండె విఠల్ కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఆయన ఎన్నిక చెల్లదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం స్టే విధించింది. పిటిషన్ పై తదుపరి విచారణ జులై నెలకు వాయిదా వేసింది. ఎమ్మెల్సీగా విఠల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నామినేషన్ ఉపసంహరించుకోలేదని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని కాంగ్రెస్ పార్టీ నేత పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయించారు. విఠల్ ఎన్నిక చెల్లదంటూ ప్రకటించాలని కోర్టును కోరారు. ఫోర్జరీని తేల్చేందుకు నామినేషన్ డాక్యుమెంట్లను కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరికీ పంపించాలని విన్నవించారు. అనంతరం దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న తెలంగాణ ఉన్నత న్యాయస్థానం, విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. తాజాగా ఇదే కేసులో భారత అత్యున్నత న్యాయస్థానం స్టే ఇవ్వడంతో దండె విఠల్‌కు ఊరట లభించింది. ఎన్నికల పోటీ నుంచి తాను తప్పుకోలేదని, అకారణంగా తప్పించారని, నామినేషన్ల ఉపసంహరణను ఆమోదించే ముందు నిబంధనల ప్రకారం ఆర్వో తన అభిప్రాయాన్ని అడగలేదని పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అదే రోజు చెప్పారు. పైగా తన తరఫున ఫోర్జరీ సంతకంతో నామపత్రాన్ని ఉపసంహరించుకున్నారని ప్రకటించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. దాంతో పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఎన్నిక నిర్వహణపై స్టే విధించాలని కోరగా కోర్టు అందుకు అనుమతించలేదు. కాగా అభ్యంతరాలుంటే తరువాత చూసుకోవాలని సూచించింది. ఆర్వో నిర్ణయం ఆధారంగా ఎన్నికల కమిషన్ 2021 డిసెంబరు 10న ఎన్నిక నిర్వహించి అదే నెల 14న బీఆర్ఎస్ అభ్యర్థి దండె విఠల్ విజయం సాధించినట్లు ప్రకటించటం సంచలనమైంది. దండె విఠల్ ఎన్నికైన తర్వాత రాజేశ్వర్‌రెడ్డి మళ్లీ ధర్మాసనాన్ని ఆశ్రయించటంతో ఎన్నిక చెల్లదంటూ ఈనెల మొదటి వారంలో హైకోర్టు తీర్పు ఇవ్వటం గమనార్హం.

విశాల భారతి Real Talk
రియల్ టాక్
REAL TALK
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily



శనివారం,
18.05.2024
హైదరాబాద్

2ND EDITION IGBC GREEN PROPERTY SHOW
17, 18 & 19 MAY 2024 | HITEX, HITEC CITY, HYDERABAD






# సుస్థిర తెలంగాణకు కట్టుబడి ఉన్నాం

- పర్యావరణహిత, జీరో కార్బన్ లక్ష్యంగా నిర్మాణ రంగం ఉండాలి
- కర్బన ఉద్గారాలను తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- సుస్థిర నిర్మాణ రంగ అభివృద్ధికి ఐజీబీసీ సేవలు కీలకం
- ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షోలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హైటెక్స్ లో మొదలైన మూడు రోజుల ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో
- మే 19న ముగియనున్న గ్రీన్ ప్రాపర్టీ షో

విశాలభారతి, హైదరాబాద్ :

సుస్థిర అభివృద్ధి వైపు తెలంగాణను నడిపించడం లో ఐ జి బి సి ముఖ్య భూమికను పోషిస్తుంది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పర్యావరణ కాలుష్యం నియంత్రణలో ఐజిబిసి ఎనలేని కృషి చేస్తుందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం హైటెక్స్ లో ఐ జి బి సి గ్రీన్ ప్రాపర్టీ షో రెండో ఎడిషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈనెల 19 వరకు హైటెక్స్ వేదికగా జరిగే ప్రాపర్టీ షోలో 75 పైగా ఎకో ఫ్రెండ్లీ, ఐ జి బి సి సర్టిఫైడ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. దేశంలోనే జరుగుతున్న మొట్టమొదటి గ్రీన్ ప్రాపర్టీ షో ఇదే కాగా, గతేడాది నుంచి ఐ జి బి సి ప్రతిష్టాత్మకంగా సుస్థిర పర్యావరణ హితమైన భవనాలను ఈ ప్రదర్శన ద్వారా తీసుకువస్తుంది. ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 సాంప్రదాయ భవనాల కంటే ఐజిబిసిసర్టిఫైడ్ లేదా ప్రీసర్టిఫైడ్ గ్రీన్ ప్రాజెక్ట్‌లను ఎంచుకోవడం ద్వారా పచ్చని భవిష్యత్తు కోసం పెట్టుబదులపై కొనుగోలుదారులను చైతన్యపరచడమే లక్ష్యంగా నిర్వహిస్తుంది. ప్రముఖ డెవలపర్‌లకు స్థిరమైన నివాసాన్ని అందిస్తున్న వారి 75,000+ హౌసింగ్ యూనిట్‌లను ప్రదర్శించడానికి వేదిక కానుంది.



## సుస్థిర అభివృద్ధి లక్ష్యం...

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో దేశంలోనే తొలి గ్రీన్ ప్రాపర్టీ షో నిర్వహించేందుకు ప్రభుత్వం సహకరించడం అభినందనీయం. గ్రీన్ బిల్డింగ్ లతో సుస్థిర పర్యావరణ విధివిధానాలను ప్రజలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఐ జి బి సి నిరంతరం కృషి చేస్తోంది. దేశంలో మొదటిసారిగా నిర్వహించిన గ్రీన్ ప్రాపర్టీ షో తో సుస్థిర అభివృద్ధి వైపు హైదరాబాద్ చూపుతున్న చొరవ స్పష్టమౌతుంది. నగరవాసులు, నిర్మాణ సంస్థలు పోటీపడి పర్యావరణహితమైన నివాస సముదాయాలపై ఆసక్తి చూపుతున్నారు. ఎకో ఫ్రెండ్లీ భవనాలను కొనుగోలు చేసేందుకు నగరవాసులు ఆసక్తి చూపడంతో గ్రీన్ బిల్డింగ్ లకు అనూహ్యమైన డిమాండ్ వస్తుంది. దీని తగినట్లుగానే నిర్మాణ సంస్థలు కూడా సుస్థిరమైన లక్ష్యంతో ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. వీటన్నిటికీ ప్రభుత్వం కూడా సహకరించి హరిత విధానాలను ప్రోత్సహిస్తుంది. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ తరహా గ్రీన్ ప్రాపర్టీ షో జరగలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు రాష్ట్రంలో ఐజిబిసి రెండు సార్లు నిర్వహించింది. ఇది తెలంగాణకు సుస్థిరమైన అభివృద్ధిని అందించడంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

- శ్రీనివాసమూర్తి, ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్.



## రెండో ఎడిషన్ ప్రారంభం...

సుస్థిర అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణలో నిర్వహిస్తున్న రెండో గ్రీన్ ప్రాపర్టీ షో ఇది. ప్రపంచ పెట్టుబడులని సుస్థిర పర్యావరణ హితమైన విధానాలను అవలంబించే రాష్ట్రాల వైపు సాగుతున్నాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా హైదరాబాద్ ను నిలబెడితే ప్రపంచ పెట్టుబడుల ప్రవాహం మొదలవుతుంది. నిర్మాణరంగంతో పాటు ఐటీ, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ ఉద్యోగ ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయి. నగరవాసుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఐ జి బి సి ఎంతగానో కృషి చేస్తుంది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోలు సుమారు లక్ష కోట్ల ఎగుమతులు ఉన్నాయి.. దేశంలో అత్యధిక ఐజిబిసి సర్టిఫైడ్ భవనాలు కలిగిన నగరంగా హైదరాబాద్ గుర్తింపు పొందింది. క్రెడాయ్ తో ఒక ఎంఒయు (MOU) భాగస్వామిగా చేసుకొని సుస్థిరమైన నిర్మాణ రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నం. కేవలం నిర్మాణ రంగానికి మాత్రమే తమ సేవలు పరిమితం కాదని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అన్ని రంగాల్లోనూ తమ పూర్తి సహకారం ప్రభుత్వానికి ఉంటుంది. ఈ ఎగ్జిబిషన్ ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవన వాతావరణంతో సహా హరిత భవనాల యొక్క అనేక ప్రయోజనాల గురించి అవగాహన పెంపొందించే దిశగా ఒక కీలకమైన అడుగు అవుతుంది. గత ఏడాది కంటే ఈ సీజన్ ప్రాపర్టీ షోకు అనుహ్యా స్పందన వచ్చింది. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడంలో శ్రీధర్ బాబు చూపుతున్న చొరవ అభినందనీయం.

- సి.శేఖర్‌రెడ్డి, ఐజిబిసి జాతీయ వైస్ చైర్మన్



## సుస్థిర తెలంగాణకు కట్టుబడి ఉన్నాం

ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా కాలుష్య ప్రభావం మారుతుంది. ముఖ్యంగా వాతావరణంలోకి చేరుతున్నా కాలుష్య ఉద్గారాల ప్రభావం నిర్మాణరంగం నుండి 30శాతానికి మించి ఉంది. ఐటి ఎగుమతుల్లో హైదరాబాద్ ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రస్తుతం బెంగళూరు ముందంజలో ఉంది. వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో ఐటి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా కార్యాచరణను అమలు చేస్తాం. ఈ క్రమంలో హైదరాబాద్ను సుస్థిర అభివృద్ధి వైపు నడిపించడంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిన అవసరం ఉంది. 2003లో హైదరాబాద్ కేంద్రంగా గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్ కాంగ్రెస్ హయాంలోనే జరిగింది. అప్పటినుంచి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఐ జి బి సి పర్యావరణ పరిరక్షణ గ్రీన్ బిల్డింగ్ స్పృహతో విస్తరించడం అభినందనీయం. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం చూపుతూ నెట్ జీరో లక్ష్యంగా నిర్మాణరంగం అభివృద్ధి చెందాలి. అందుకు ప్రభుత్వం కావాల్సిన సహకారం పూర్తిస్థాయిలో అందిస్తుంది. గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను ప్రోత్సహించడంలో, పర్యావరణ అనుకూల గృహాలపై అవగాహన కల్పించడంలో ఐజిబిసి ఎనలేని సేవలు అందిస్తుంది. ఈ ప్రదర్శన కాబోయే కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు, పరిశ్రమ వాటాదారులకు వినూత్న స్థిరమైన పరిష్కారాలను అందించే వేదిక అవుతుంది. మన రాష్ట్రం, దేశానికి పచ్చని, మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడే సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి ఒక వేదికగా ఈ ప్రాపర్టీ షో ఉపయోగపడుతుంది.

- శ్రీధర్ బాబు, ఐటిశాఖ మంత్రి



## పారదర్శక స్నేహపూర్వక విధానాలతో అభివృద్ధి

రాష్ట్రంలో హరిత భవనాల ఉద్యమంలో ఐజిబిసి కృషి చేయడం అభినందనీయం. "ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2024 అనేది సుస్థిర జీవనపు ప్రాముఖ్యతను తెలిపే అద్భుతమైన ప్రయత్నం అవుతుంది. ఐజిబిసి చొరవతో అతి ఎక్కువగా రిజిస్టర్డ్ గ్రీన్ బిల్డింగ్ ఫుట్‌ప్రింట్ పరంగా ప్రపంచంలోని మొదటి మూడు దేశాలలో భారతదేశం ఒకటి అని తెలిసి గర్వపడుతున్నం. ఇలాంటి అంశాలు రాష్ట్ర పౌరుల శ్రేయస్సు, సహజ వనరుల పరిరక్షణకు కీలకమైనవి. శక్తి వనరులు, నీటి సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనానికి గ్రీన్ హోమ్‌లతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి మెరుగైన తాగు నీటి, సురక్షితమైన పర్యావరణంతో ఉంది. మూసి రివర్ ఫ్రంట్, నగరం నలువైపులా మెట్రో విస్తరణతో హైదరాబాద్ రూపురేఖలే మారిపోనున్నాయి. పర్యావరణానికి నష్టం చేసే ట్రాఫిక్ సమస్యలకు కూడా ఈ మెట్రో పరిష్కారం అవుతుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. వారికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తాం. పారదర్శకత, స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలతో హైదరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. పరిశ్రమలు, ఐటి నిర్మాణ ఫార్మా వంటి అన్ని రంగాల్లో తెలంగాణను ముందించడమే తమ లక్ష్యం. నిర్మాణ రంగానికి అవసరమైన పూర్తి పూర్తి సహకారం అందిస్తాం. భావితరాలకు సుస్థిరమైన భౌగోళిక స్వరూపాన్ని అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. ఇందుకు ఐ జి బి సి కూడా విశేషంగా కృషి చేస్తుంది.

-ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రి







## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపు సీజ్



**మరిపెడ, విశాలభారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజవర్గ మరిపెడ మండలం తండా ధర్మారం శివారులో ఎంపీపీ ఎస్ స్కూల్ వద్ద ఆకెరు వాగు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 150 ట్రక్కుల ఇసుకను ప్రైవేటు ప్రాంతంలో డంపు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసు, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని ఇసుక డంపును సీజ్ చేయడం జరిగింది. దాడుల్లో ఆర్ ఐ శరత్ కానిస్టేబుల్ ముజాఫర్ , హోం గార్డ్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు "కొండ"ంత అండ

- ఎమ్మెల్యే గెలుపులో కీలక భూమిక
- సీఎం రేవంత్ రెడ్డిచే ప్రశంసలు
- కొండ శ్రీనుపై అభినందనల జల్లు



**పాలకుర్తి, విశాల భారతి** : కొండ శ్రీను. ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా సమాజంలో హాట్ టాపిక్ గా నిలిచిన వ్యక్తి. గత అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ముందు వరకు ఈయన ఎవరో పెద్దగా ఈ ప్రాంతంలో చాలా మందికి తెలియదు. అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రధానపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గా పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి గెలుపు కోసం కొండ శ్రీను క్రియాశీలక పాత్ర పోషించాడు. దీంతో ఆయన పేరు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అప్పటివరకు ప్రచారంలో పూర్తిగా చతికిలా పడింది. రాజకీయంగా చూస్తే సుమారు మూడున్నర దశాబ్దాలపాటు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏ ఒక్కరూ ఎమ్మెల్యేగా గెలవలని దుస్థితి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం కాస్తో కూస్తో ఆ పార్టీకి ఇక్కడ ప్రజాప్రతినిధులు చాలా తక్కువ సంఖ్యలోనే గెలిచే పరిస్థితులు ఉండేవి. దీంతో ఈ నియోజకవర్గంలో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు, అసలు సిసలు కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి నిరాశ, నైరాష్యం, నిరాసక్తతలోకి జారుకుని చెట్టుకొకరు, పుట్టకొకరు అన్నట్లుగా మారిన పరిస్థితి. ఈ దశలో కాంగ్రెస్ సోషల్ మీడియా తరపున నాయకులను, కార్యకర్తలను, ఓటర్లను తమ ప్రచారంలో ముంచెత్తి, చైతన్యం చేసి ప్రస్తుత ఎమ్మెల్యే గెలుపుకు తనవంతు పాత్రగా బాటలు వేశాడు కొండ శ్రీను.

**ప్రచారంలో కీలక భూమిక**

విస్తృతమైన మొబైల్ నెట్ వర్కింగ్, పెరిగిన స్మార్ట్ ఫోన్ల వినియోగంతో మెజారిటీ జనాల చేతుల్లో స్మార్ట్ ఫోన్లే దర్శనమిస్తున్నాయి. ఫోన్లు వాడే ప్రతి వినియోగదారుడు ఫోన్లో ఉన్న అన్ని ఫీచర్లు వాడుతున్నాడు. మెజారిటీ వినియోగదారులు వాట్సాప్, పేస్బుక్, ఎక్స్ లు క్రియాశీలకంగా వాడుతున్నారు. సమాజంలో, ఓ ప్రాంతంలో జరిగే అప్ టు డేట్ క్షణాల్లో సమాచారం చేరవేస్తున్నారు, తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సమాచార ఆయుధంగా స్మార్ట్ ఫోన్ నిలిచింది. వీటిని సాధనాలుగా ఉపయోగించుకుని సోషల్ మీడియా విజృంభిస్తున్నది. ఈ కోవలో కొండ శ్రీను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కో కోఆర్డినేటర్ గా పగ్గాలు చేపట్టి పార్టీ ప్రచారాన్ని పరుగులు పట్టించాడు. నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలతో సమన్వయం చేసుకుంటూ ప్రచారానికి దశ, దిశా, నిర్దేశం చేశాడు. అటు పార్టీ నాయకులతో పాటు సోషల్ మీడియా కార్యకర్తలకు అనుసంధాన కర్తగా ఉంటూ ప్రచారం పరుగులు పెట్టిస్తున్నాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి సోషల్ మీడియాయే ప్రధాన కారణమని అన్ని పార్టీల అగ్రనాయకులు ముక్తకంఠంతో నినదించిన విషయం తెలిసిందే. ఈ ఒరవడిలో పాలకుర్తి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశశ్విని రెడ్డి గెలుపులో క్రియాశీలకంగా కొండ శ్రీను వ్యవహరించాడు. కేవలం 3 నెలలు వ్యవధిలోనే పార్టీ జెండాను, గుర్తును, అభ్యర్థిని విస్తృతంగా నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ కు చేరేలా, ప్రచారం అయ్యేలా చేశాడు. రాష్ట్ర అధిష్టానం సోషల్ మీడియా నుంచి వచ్చే డైరెక్షన్స్, ప్రచార మెటీరియల్ తో పాటు ఇక్కడ స్థానికంగా వ్యూహాత్మకంగా, సృజనాత్మకంగా ప్రచారం రక్తికట్టించాడు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలైనా, నిన్నటి పార్లమెంట్ ఎన్నికలైనా.. ఎన్నికలు ఏవైనా సరే, పోటీ ఏదైనా సరే ప్రచారాన్ని ప్రజల చెంతకు చేర్చడంలో కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అభ్యర్థులకు విశేష ప్రజాధరణ, ప్రచారం కల్పించడంలో కొండ శ్రీను విశేష కృషి సల్పుతున్నాడు.

**పార్టీ ప్రచారాన్ని పరుగులు పెట్టించాడు**

కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని రకాల ప్రచారాన్ని గత 8 నెలలుగా సోషల్ మీడియాలో పరుగులు పెట్టిస్తున్నాడు. పార్టీ అభ్యర్థుల డే షెడ్యూల్స్, సభలు, సమావేశాల కవరేజ్ వీటి ప్రచారాన్ని జనాలలోకి, ఓటర్లలోకి రకరకాలుగా తీసుకెళ్ళాడు. పార్టీ మేనిఫెస్టో, ఎజెండా, సందేశాలను ఎప్పటికప్పుడు జనాలకు చేర్చేది. గత పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం మీడియాలో తన వంతు కృషి సల్పాడు. ఈ నేపథ్యంలో ఈయన కృషిని గుర్తించిన రాష్ట్ర, జిల్లా అగ్ర నాయకులు ఆయనను అభినందనలు, ప్రశంసలతో, పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇటీవల స్వయంగా టీపీసీసీ చీఫ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొండ శ్రీను సేవలను గుర్తించి అభినందలతో తెలపడమే కాకుండా ప్రశంసలతో ముంచెత్తారు. దీంతో కొండ శ్రీనుపై నియోజకవర్గంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఓ వ్యక్తి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించడం, ఆయన చేత ప్రశంసలు అందుకోవడం ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



## వీరబ్రహ్మేంద్ర స్వామి పై పరిశోధనలు చెయ్యాలి

- మాజీ స్పీకర్ మధుసూదనాచారి.
- పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి.
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.
- ట్యాంక్ బండ్ పై ఘనంగా ఆరాధన ఉత్సవాలు..
- భారీగా హాజరైన విశ్వకర్మలు.

**హైదరాబాద్,విశాల భారతి:** విశ్వంలో జరిగే పరిణామాలను తన దివ్య దృష్టితో ముందుగానే తెలియజేసిన మహనీయుడు పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. అయితే ఆయన జీవితం పై ప్రతి యూనివర్సిటీలో పరిశోధనలు చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన మహోత్సవం విశ్వకర్మ ఫౌండేషన్ కన్వీనర్ అడ్లూరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పై పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి మధుసూదనాచారి, బీసీ కులా సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారపు గణేష్ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ కాలజ్ఞానం బోధించి సకల జనుల హితం కోరిన గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ దర్శి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని పేర్కొన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ సమాజంలో ఏ వింత జరిగినా కాలజ్ఞానంలో బ్రహ్మం గారు ఎప్పుడో చెప్పారని ప్రజలు చర్చించుకోవడం గమనించదగిన విషయమన్నారు. అయితే ఆయనకు దక్కాల్సిన గౌరవం ఇప్పటికి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జీవిత చరిత్ర, చెప్పిన సత్యాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. గ్రామ గ్రామాన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి ఆరాధోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాల్ కోట వెంకటాచారి, మదన్మోహన్, మేడం శంకరాచార్యులు, మల్యాల కృష్ణమాచార్యులు, సుభాష్, రవీందర్ జితేందర్ సంకోజు రాఘవేందర్, శ్రీనివాస్ చారి, వీరశేఖర్, స్మిత కోటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు వేగవంతం చేయాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో 26 కోట్లతో 4 లైన్ల రోడ్డు విస్తరణకు శంకుస్థాపన.
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కేటాయింపు నిల్.
- ప్రభుత్వ అలసత్వం తోనే వాహనదారులకు ఇక్కట్లు.
- కాంగ్రెస్ నాయకులు రోడ్డు పనులు వేగవంతం చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని హితవు.
- రోడ్డు నిర్మాణ పనులను పాలకమండలి దగ్గరుండి పూర్తి చేయిస్తుంది.
- బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్.



**మేడిపల్లి,విశాలభారతి:**కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కేటాయింపులో అలసత్వం వల్లే HMDA నిధులు రూ.26 కొట్లతో చేపట్టిన పీర్జాదిగూడ పర్వతాపూర్ 4లైన్ల రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ ఆరోపించారు. నగరంలో పెరిగిన జనాభా, వాహనదారులకు మెరుగైన రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టాలనే సంకల్పంతో మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలోని పాలకమండలి రోడ్డు విస్తరణ ఆవశ్యకతను మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి వివరించడంతో 4 లైన్ల రోడ్డు విస్తరణకు HMDA ద్వారా సుమారు రూ.26.32 కోట్లను మంజూరు చేయడంతో పాటు స్వయంగా కేటీఆర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాన చేసారు. గత ప్రభుత్వంలోనే రోడ్డు విస్తరణ పనులు చకచక మొదలయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకే రావడంతో పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులకు బ్రేక్ పడింది. దీనికి ప్రధాన కారణం నిర్మాణ పనులకు అవసరమైన నిధులను విడుదల చేయకపోవడమేనని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన రాహిత్యంతో ప్రభుత్వ అలసత్వం తోనే వాహనదారులకు ఇక్కట్లు పడుతుంటే నిధులు విడుదల చేయమని ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఒత్తిడి తేవడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేస్తున్నారు.

**- రోడ్డు విస్తరణ పనుల వేగవంతంపై పాలకమండలి దృష్టి.**

పీర్జాదిగూడ కమాన్ పర్వతాపూర్ 4 లైన్ల రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసే విషయంలో పాలకమండలి కట్టుబడి ఉందని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వం కూడా రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులు త్వరగా విడుదల చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ డిమాండ్ చేశారు.రోడ్డు పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవం

**కాప్రా,విశాలభారతి:**మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధన మహోత్సవ సందర్భంగా ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం ఛైర్మన్ లక్ష్మీ నారాయణచారి, ప్రధాన సలహాదారులు పూసల బ్రహ్మాచారి, సత్యానారాయణ చారి, కేశవరం ఆంజనేయులు చారి, అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి, ప్రధాన కార్యదర్శి సమ్మని మురళి చారి, అధ్యక్షులు కేతోజు శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులు మునిగంటి రాంప్రదీప్, ప్రభాకర్ చారి, నాయకులు వసంత రావు, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ నగర మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం

**మేడిపల్లి,విశాలభారతి:**మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కార్పోరేటర్ పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో 21 మంది కార్పొరేటర్ల బృందం నగర మేయర్,డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

- జాజుల లింగంగౌడ్



**సికింద్రాబాద్ ,విశాలభారతి;**టిపిసిసి అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల విషయంలో తీరని అన్యాయం చేశారని,ఇప్పటికే అగ్రకులాలకు ముఖ్యమంత్రి పదవి,ఎస్సీ లకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చారని 55 శాతం ఉన్న బీసీలకు ఖచ్చితంగా టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. స్వాతంత్రం అనంతరం రాజకీయ అధికారాన్ని అగ్రవర్ణాలు అనుభవిస్తూ, సహజ వనరులను గుప్పిట్లో పెట్టుకొని సమాజం పై ఆధిపత్యం చెలాయిస్తున్నాయని, సమర్థవంతంగా పని చేస్తున్న బీసీ నేతలను ప్రజాదరణ పొందితే ఎక్కడ ముఖ్యమంత్రి అవుతారేమోననే భయంతో అవినీతి ముద్ర వేసి తొలగిస్తున్నారని అన్నారు.

## రాష్ట్రానికి కేంద్రం సాయం అందించట్లేదు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కనీసం పట్టించుకోవట్లేదు
- కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడినా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కనీసం పట్టించుకోలేదనిజాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. వడదెబ్బకు రాష్ట్రంలో 97 మంది మరణిస్తే స్పందించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్లోని గాంధీభవన్లో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు స్పందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని కోదండరెడ్డి అన్నారు. తెలంగాణలో అనేక జిల్లాల్లో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజలను కాపాడేందుకు నిధులు ఇవ్వమని రాష్ట్రానికి వచ్చిన ప్రధానిని కిషన్‌రెడ్డి కోరలేదని విమర్శించారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరవు వచ్చిందని, అప్పట్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని అన్నారు. కరవు పరిస్థితుల పరిశీలన కోసం ప్రధాని మన్మోహన్‌సింగ్ కమిటీని వేసి రూ.2,800 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.2 కూడా ఇవ్వలేదని కోదండరెడ్డి మండిపడ్డారు.



## స్వార్థమే పరమార్థంలా వ్యవరించిన వీసీ

- నిబంధనలు విరుద్ధంగా వ్యాహరించారు

**సికింద్రాబాద్ , విశాల భారతి** :ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారుల స్వార్థపర ఆలోచనలని ,కేవలం తమ స్వార్థం కోసమే, పదవి నుంచి పోతూ పోతూ తనకు రావలసిన 2016 పి ఆర్ సి బకాయిలను ప్రభుత్వ అనుమతి లేకున్నా విడుదల చేసుకోవదాన్ని ఓయూ ఔట తీవ్రంగా ఖండిస్తుందని అధ్యక్షుడు ప్రో. మనోహర్ అన్నారు. ఇటీవల సిపిఎస్ మరియు 2016 పిఆర్సి వేతన బకాయిల గురించి గురించి ఉస్మానియా ప్రొఫెసర్ అందరూ ధర్నా చేసినప్పుడు ఉపాధ్యాయుల అందరి ముందు సిపిఎస్ ను అమలు చేస్తామని అదే విధంగా 2016 ఏరియర్స్ చెల్లిస్తామని ఓయూ వీసీ వాగ్దానం చేశారు. అదేవిధంగా సిపిఎస్ అమలు కావలసిన 48 కోట్లు మరియు 2016 వేతన బకాయిలు చెల్లించడానికి అవసరమైన నిధులు అన్ని కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద ఉన్నాయని వీసీ ప్రో. రవీందర్ ఉపాధ్యాయుల ముందు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే దీనికి భిన్నంగా ప్రొసీడింగ్ ఆర్సి నెంబర్ 15 70/06/20242025 విడుదల చేస్తూ వేతన బకాయిలను కేవలం 0101 2016 నుండి 30062019 వరకు పదవీ విరమణ పొందిన అధ్యాపకులకు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం వెనుక వీసి స్వార్థం తప్ప మరొకటి లేదని ప్రో.మనోహర్ అన్నారు. తను అధికారిగా అందరి బాగోగులు పట్టించుకోవాలని అధికారి కేవలం తనకు వ్యక్తిగత లబ్ధిచేకూర్చడానికి మాత్రమే ప్రభుత్వం నుంచి గాని ఇతర సాధికార వ్యవస్థల నుంచి కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే తన పదవీకాలం 5 రోజులు మాత్రమే ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉస్మానియా ఖజానా నిధులు డ్రా చేయడానికి చూస్తే చేయడాన్ని చూస్తే వీసీ ఎంతకు తెగించాడో అర్థమవుతుందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదల చేసినటువంటి వేతన బకాయిల ఉత్తర్వులను ఒకసారి పరిశీలిస్తే విసి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని అందిన కాడికి దండుకొని పోవాలని ధోరణి కనిపిస్తుందని మనోహర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వేతన బకాయిల విడుదలకు సంబంధించిన ఉత్తర్వులను కేవలం వీసీ ఆదేశాల ఆధారంగా డిప్యూటీ రిజిస్టర్ రిజిస్టర్ బకాయలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చింది అంటే డిప్యూటీ రిజిస్టర్ పైన ఎంత ఒత్తిడి ఉందో మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ విడుదల లో సదుద్దేశమే ఉంటే ఇదే నియమ నిబంధనలను ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్తింపజేసినట్లయితే దానికి సాధికారత ఉంటుందని ఈ చర్యను నూతనంగా వచ్చే అధికారులు ఆమోదముద్ర వేయవచ్చు కానీ స్వార్థపూరితంగా కేవలం ఒక పీరియడ్లో పదవీ విరమణ పొందిన అధ్యాపకులకు మాత్రమే వర్తింపచేయడం అనేది కుట్రపూరితమైనటువంటి నిర్ణయం అన్నారు.ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు పెంపుదల లో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉన్న అధికారంలో ఉన్న ఇలాంటి వ్యక్తుల వైఖరి వల్లే గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పదవి విరమణ వయస్సును పెంపుదలను పక్కకు పెట్టింది అనే అంశం అందరూ ఉపాధ్యాయులకు తెలిసింది. స్వార్థపూరిత ద్వంద ప్రమాణాల వల్ల ఉపాధ్యాయ లోకం నష్టపోతుందని ప్రో.మనోహర్ అన్నారు. ఇప్పటికైనా ఉస్మానియా విశ్వవిద్యాల అధికారులు సరైనటువంటి ఉత్తర్వులని విడుదల చేస్తూ అందరూ ఉపాధ్యాయులకు 2016 వేతన బకాయిలను చెల్లించాల్సిందిగా ఔటా డిమాండ్ చేస్తుంది. ఈ విషయమై శుక్రవారం వీసీ ని కలవడానికి ఔట బృందం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కు వెళితే అక్కడ వీసీ అందుబాటులో లేడు అని , అందుబాటులో ఉన్న రిజిస్టార్ ని అడిగితే త్వరలోనే అందరూ ఉపాధ్యాయులకు వేతన బకాయిలను చెల్లిస్తాం అని చెప్పినా అయిన మాటలు నమ్మశక్యంగా లేవన్నారు. సాధారణంగా ఉపాధ్యాయులకు చేకూర్చాలనుకుంటే ఇదే ఉత్తర్వులో అందరికీ కలిపి వేతన బకాయిలను చెల్లిస్తే దానికి సాధికారత ఉండేది. ఇలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు కానీ, సొంత నిధులను ఉపయోగించుకోవడానికి అనుమతులు కానీ ప్రభుత్వం నుండి లేకుండానే కేవలం తన లబ్ధి కొరకే ఓయూ వీసీ నిధులను విడుదల చేసుకోవడం అవుట్ ఆఫ్ సీరియస్ గా ఖండిస్తుందన్నారు.. ఈ అంశాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై పరిశీలించి ఉస్మానియా యూనివర్సిటీ సొంత నిధుల నుండి వేతన బకాయిలను పదవిలో ఉన్న పదవీ విరమణ పొందిన అందరూ ఉపాధ్యాయులకు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్న ఔటా కోరుతుందన్నారు. నూతన వీసీల నియమించేటప్పుడు ఇలాంటి ఒంటెద్దు పోకడలు , స్వార్థ చింతన , లేని వీసీలను నియమించాలని ఔట ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. శుక్రవారం రిజిస్టార్ ను కలిసిన ఔట అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ తో పాటుగా ప్రొపెసర్స్ పాల్గొన్నారు.



## ఓయూలో బ్రహ్మంగారి బోధనలు

**ఓయూ,విశాలభారతి:** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331 వ ఆరాధన ఉత్సవంలో భాగంగా శుక్రవారం ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహం వద్ద ఘనంగా మహోత్సవాలు జరిగాయి. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వీర బ్రహ్మేంద్రస్వామిని భవిష్యత్తు తరాలకు పరిచయం చేస్తూ ఆయన జ్ఞానాన్ని అందిస్తుంది. అనంతరం ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో బ్రహ్మంగారి గురించి ప్రత్యేక లెక్చర్ ఏర్పాటు కోసం ఐదు లక్షల రూపాయల చెక్కును విశ్వకర్మ ఫౌండేషన్ ప్రతినిధులు ఓయూ వైస్ ఛాన్స్లర్ రవీందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా విసి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గొప్పతనాన్ని కొనియాడుతూ యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి ఇలాంటి కార్యక్రమం తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు అడ్లూరు రవీంద్ర చారి, మహారాజు రవీందర్, జితేందర్, సంకోజు రాఘవేందర్, కోలనూరు శ్రీనివాస్ చారి, వీర శేఖర్ తోపాటు ప్రొఫెసర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహా స్వామి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- **దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్**

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మండలంలోని పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలకు దేవాలయాన్ని సర్వం సిద్ధం చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్ళపల్లి చిన్న ఆధ్వర్యంలో పూర్తి స్థాయి దేవాలయ కమిటీనీ వేశామని తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 స్వామి వారి ఉత్సవాలు ఉంటాయని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. దేవాలయం పునర్నిర్మాణం లో విరాళాలు సేకరిస్తున్నామని , దేవాలయ అభివృద్ధిలో భాగంగా భాగస్వాములు అవ్వాలని కోరారు. మైలరం కృష్ణ రూ.10 వేల 116 దేవాలయ నిర్మాణం భాగంగా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి , దేవాలయ కమిటీ సలహాదారు లు డొకోరి శ్రీనివాస్ రెడ్డి విరాళాలు సమర్పించిన వారిలో తిరుమల్ రెడ్డి , నల్లబోలు రంగారెడ్డి బాతుక మహేష్ , అక్కిని గణేష్ , బద్దుల మహేందర్ , గౌరిగ కుమార్ తదితరులు పాల్గొన్నారు....




## తెలంగాణ జన సమితిలో చేరిన ఇమామ్ హుస్సేన్

- **పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోదండరాం**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఆల్ ఇండియా వుమెన్ ఎంపవర్మెంట్ పార్టీ (ఏఐఎంఈపి) పార్టీకి చెందిన శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ తెలంగాణ సమితి పార్టీలో శుక్రవారం నాంపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇమామ్ హుస్సేన్ ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఆయనకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హిమాం హుస్సేన్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల కు కట్టుబడి ఆకర్షితులమయ్యామని అందువల్లనే ఏఐఎంఈపి పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ సమితిలో చేరినట్లు వెల్లడించారు.పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి పార్టీ పిలుపు మేరకు పని చేస్తానని ఇమామ్ హుస్సేన్ పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తగా తెలంగాణ జనసమితి పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ మేరకు ఆయనతో పాటు పార్టీలో గ్రేటర్ రాయలసీమ మాజీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి,డాక్టర్ కోటయ్య, సురేష్ బాబు,ప్రసాద్, తదితరులు పార్టీలో చేరారు.



## బిఆర్ఎస్ టు హస్తం గూటికి చేరిన మారో కార్పొరేటర్

- **కాంగ్రెస్ లో కార్పొరేటర్ చీరాల నరసింహ.**

**విశాలభారతి, బోడుప్పల్:** బోడుప్పల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠంపై అవిశ్వాసం పెట్టబోతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వైద్య యాదవ్ చీరాల నరసింహను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.




## ఘనంగా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి సీనియర్ నేత,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు దీప్తి శ్రీనగర్ షిరిడి సాయి వృద్ధాశ్రయంలో అన్నదానం నిర్వహించారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఘనంగా కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు,ఎల్లేష్, రమేష్ రాజేష్ గౌడ్,అశోక్, రవి ముదిరాజ్, శ్రీనివాస్,శ్రీధర్ గౌడ్, బాబు,శివ, నరసింహ, విజయలక్ష్మి,జ్యోతి,సుశీల, తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ రోడ్డుపై ఆక్రమణలు తొలగించండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాసబ్ చెరువు కట్టపై ఇటీవల అక్రమంగా వెలసిన పండ్ల దుకాణాలను వెంటనే తొలగించాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు సామ భీంరెడ్డి, పన్నాల మధుసూదన్ రెడ్డితో కలిసి మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల బీఎన్ రెడ్డి నగర్ దగ్గర పండ్ల వ్యాపారులకు, కొనుగోలుదారులకు మధ్య జరిగిన గొడవల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని, దీనితో ఆ ప్రాంతం నుంచి జీ హెచ్ ఎం సీ అధికారులు దుకాణాలను తొలగించారన్నారు. వాటిని ఇంజాపూర్ నుంచి తుర్కయంజాల్ మస్కతి వరకు పెట్టేందుకు వ్యాపారులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ దుకాణాల వల్ల ట్రాఫిక్ అంతరాయంతో పాటు గొడవలు పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని కమిషనర్ కి విన్నవించినట్లు తెలిపారు. కమిషనర్ సత్యనారాయణ రెడ్డి వెంటనే స్పందించి దుకాణాలను తొలగిస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.






# యువతే దేశానికి సంపద

- **జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా**
- **కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవం**

**పటాన్ చెరు, విశాలభారతి:** యువతే దేశానికి సంపద అని, వారు దేశ సమగ్రత, సానుభూతి, నైతిక నాయకత్వ సూత్రాలకు కట్టుబడి ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్, జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా అన్నారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తన రెండో పట్టాల ప్రదానోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకను శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెరా సెమినార్ హాలులో ఘనంగా జరుపుకుంది. సంప్రదాయ ఆకడమిక్ ప్రొసెషన్లో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ... పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. పబ్లిక్ పాలసీ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో వారి పాత్ర, ప్రాముఖ్యతలను నొక్కి చెప్పారు. పబ్లిక్ పాలసీ ద్వారా న్యాయం, ధర్మం, ఉమ్మడి ప్రయోజనాలు కొనసాగించాలని, యువత తీసుకునే నిర్ణయాలు, వారు సమర్థించే విధానాలు, చర్యలు అసంఖ్యాక వ్యక్తుల జీవితాలపై తీవ్ర ప్రభావాలను కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. అందరికీ హక్కులను కల్పించడంలో భారత రాజ్యాంగం యొక్క పాత్ర, వివిధ కార్యక్రమాల ద్వారా విభిన్న వ్యక్తులను భాగస్వాములను చేయడంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ వేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా జస్టిస్ మిశ్రా ఉటంకించారు. అర్థవంతమైన, ఉద్దేశపూర్వక జీవితాన్ని గడపడం ద్వారా తాము పనిచేస్తున్న సంస్థ, తమ కుటుంబంతో పాటు మాతృదేశానికి కీర్తి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కౌటిల్యా డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి అర్చన గుప్తాకు ప్రతిజ్ఞను అందజేయగా, ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథి నుంచి పట్టాను అందుకున్న వారి పేర్లను కేఎస్ పీపీ డీన్ ప్రకటించారు. కాగా, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ అధికారిక ధ్రువీకరణలపై ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సంతకం తీసుకున్నారు. ఈ పట్టాల ప్రదానోత్సవంలో 25 మంది కేఎస్ పీపీ విద్యార్థులు స్నాతకోత్తర (పీజీ) డిగ్రీలను, అత్యుత్తము ప్రతిభ కనబరచిన వారు బంగారు పతకాలను అందుకున్నారు. యనమంద్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రణీత పుల్లను రాజు, ప్రియా భట్కర్ లు సంయుక్తంగా అందుకున్నారు. అంతర మైత్రా డీన్ అవార్డును అందుకుంది. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ మొదటి ర్యాంకర్



గా ప్రణిత పుల్లంరాజు గీతం ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన బంగారు పతకాన్ని అందుకున్నారు. తమ పిల్లలను వృత్తినిపుణులుగా తీర్చిదిద్దినందుకు తల్లిదండ్రులు కౌటిల్యా అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేఎస్ పీపీ విద్యార్థి వినాయక శ్రీచైతన్య విద్యార్థులందరి తరపున తన స్పందనను తెలిపారు. చివరగా, కౌటిల్యా సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వల్ వందన సమర్పణతో ఈ పట్టాల ప్రదానోత్సవం ముగిసింది.




## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎన్నికల కమిషనర్ లోకేష్ కుమార్

- **స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, సీ.సీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ**
- **కౌంటింగ్ కేంద్రం వద్ద నిరంతరం సాయుధ బలగాల పహారా**
- **కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు**
- **స్ట్రాంగ్ రూముల లాక్ బుక్ లను పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి**

**పటాన్ చెరు, విశాలభారతి:** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రం గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల అదనపు కమిషనర్ లోకేష్ కుమార్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ లతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఈవీఎంలు, సెక్యూరిటీ లాక్ బుక్ రిజిస్టర్స్ లను, మూడు అంచెల సెక్యూరిటీ ఏర్పాటులను రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా లోటుపాట్లకు తావులేకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద పకడ్బందీ సెక్యూరిటీ చర్యలు జిల్లా యంత్రాంగం చేపట్టినట్లు తెలిపారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద, కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ సీల్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ..ఈవీఎంలు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లకు అదనంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసినట్లు కౌంటింగ్ సెంటర్లో జనరేటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రయినీ ఐఏఎస్ మనోజ్, కామారెడ్డి ట్రయినీ ఐపీఎస్ కాజల్ సింగ్, నిమ్స్ ప్రత్యేకఅధికారి రవీందర్ రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరుకల నాంచారమ్మ బస్తి నూతన అధ్యక్షుడిగా గండి కోట

**ఎల్బీనగర్ విశాలభారతి:** డబుల్ బెడ్ రూమ్ నూతన అధ్యక్షుడిగా గండి కోట భీమ రాజు గెలిచారు. మన్సూరాబాద్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లో మొత్తం 288 ఇండ్లు ఉండగా ప్రస్తుతం 201ఇండ్లు పూర్తి కాగా అందులో 191 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముగ్గురు బరిలో నిలిచారు. 58ఓట్లు గుంజ బాలరాజుకు, 91ఓట్లు గండికోట భీమ రాజుకు, జగన్నాథం గంగయ్య కు 41ఓట్లు పోలయ్యాయి. గతంలో అధ్యక్షుడు గా పనిచేసిన గండి కోట భీమ రాజు కు 91ఓట్లు పోలవగా 33ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నూతన అధ్యక్షుడిగా గెలిచిన భీమా రాజు



మాట్లాడుతూ గతంలో తాను చేసిన అబివృద్ధి పనులే తనను గెలిపించాయని, బస్తీవాసులు తనపై మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సమస్యల పై తుంగతుర్తి రవి పర్యటన

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17 వ డివిజన్ లోని పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యటించి ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను, ఎదురవుతున్న సమస్యలను తుంగతుర్తి రవి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలలోని పలు ఇండ్లకి నీటి సరఫరా పైప్ ల లేకేజీవలన లో ప్రెషర్ ఉండడం వలన సరిపడా నీరు రాకపోవటంతో ప్రెషర్ పెంచేలాగా నూతన గేటెవాల్వ్స్ ఏర్పాటు చేసి నూతన పైప్ లైన్లు వేయాలని HMWS అధికారులను పిలిచి ప్రజలకు సమయానికి సరిపడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో hmws మేనేజర్ తిరుపతి, విజయ్ పాల్ రెడ్డి,కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, మల్లారెడ్డి, శశికుమారి, రాము, కాలనీ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

- **హుండీ ఆదాయం రూ.14,03,425**
- **అన్నదానం హుండీ ఆదాయం రూ.1,01,466**

**పటాన్ చెరు, విశాలభారతి:** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ నందు స్వయంభుగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. శ్రీ సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 61 రోజుల హుండీ ఆదాయం రూ.14,03,425 (పద్నాలుగు లక్షల మూడు వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు), అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.1,01,466 (లక్ష ఒక్క వేయి నాలుగు వందల అరవై ఆరు రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ పి.మోహన్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ వి.శివరాజ్ సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన పూజాలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్,విశాలభారతి:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 1 లో శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన 22వ వార్షిక ఆరాధన ఉత్సవాల కార్యక్రమానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ షిరిడి సాయిబాబా దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది .ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ ఫేస్ కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి,విష్ణువర్ధన్ రావు ,ఆలయ చైర్మన్ పర్వత రెడ్డి, సాయిరాం , కనకరాజు ,రమణ, శ్రీనివాస రావు, అనిరుద్, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్, శశిహరి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా కన్వీనర్ల పనితీరు భేష్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల పనితీరు అద్భుతమని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేసినట్లు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్లతో సీఎం రేవంత్ రెడ్డి భోజనం చేశారన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన యువకులకు రానున్న ఎన్నికల్లో, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లను ఎక్కువ శాతం కేటాయిస్తామని, అలాగే పార్టీ నామినేటెడ్ పదవుల్లో యూత్ కు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పినట్టు తెలిపారు. అదేవిధంగా యువకులందరూ



పార్టీ కోసం పని చేయాలని రేవంత్ రెడ్డి సూచించినట్టు అర్జున్ తెలిపారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులోని సరస్వతి నగర్, ఇందిరమ్మ కాలనీల మధ్య ఎన్నో ఏళ్లుగా ఆపరిష్కృతంగా ఉన్న ప్రధాన మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి సహకారంతో ట్రంక్ లైన్ ఏర్పాటుకు పనులు ప్రారంభించినట్టు కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య తెలిపారు. అలాగే ఎన్నో రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న సాగర్ రోడ్డు కేబీ ఫర్నిచర్



నుంచి నవ భారత్ కాలనీ, రాజ్ రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీ మధ్య బీటీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఐలయ్య తెలిపారు.



# సైబర్ మోసాలకు గురైన డబ్బు బాధితులకు అందేలా చేయాలి

- గోవర్ధన్ రెడ్డి, జిల్లా జడ్జి

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో సైబర్ నేరాలపై సైబర్ సెక్యూరిటీ పోలీసు విభాగం పని చేస్తుంది. ఎస్పి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి గారిని కలిశారు. సైబర్ మోసాలపై సమాచారం అందగానే కేసులు నమోదు చేసి నగదు బదిలీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని , పోయిన డబ్బును కోర్టుల సహాయంతో బాధితులకు అందేలా కృషి చేస్తున్నామని జిల్లా జడ్జికి డీఎస్పీ శ్రీనివాసరావు వివరించారు. ఈకేసులో నగదు త్వరగా బాధితులకు చేరేలా వేగంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నాణ్యమైన దర్యాప్తు చేసి సకాలంలో కేసు అభియాగ పత్రాలను కోర్టుకు అందించాలని తెలిపినారు. లోక్ అదాలత్ లను సద్వినియోగ చేసుకుని త్వరగా కేసులు పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని సూచించారు.అనంతరం పోలీసు కార్యాలయం నందు సైబర్ వారియర్ పోలీసు సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ తరగతి నిర్వహించి జాతీయ, రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నంబర్ లు, వెబ్ సైట్స్ ద్వారా వచ్చే పిర్యాదులు, పోలీసు స్టేషన్ కు వచ్చే పిర్యాదులు త్వరగా పరిశీలిస్తూ కేసుల నమోదు, దర్యాప్తు వేగంగా చేసి బాధితులకు బరోసా కల్పించాలని అన్నారు. పోలీసు వారియర్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ మోసాలపై ప్రజలను చైతన్య పరిచి నేరాలు జరగకుండా కృషి చేయాలని అన్నారు.

# పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పాలకీడు, విశాలభారతి**: 60 సంవత్సరాలు నిండిన పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన పాలక వీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 60 ఏళ్ళ వయసు వచ్చినాక సంపాదించే మార్గం లేక సీనియర్ సిటిజన్స్ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, ఆరోగ్య సమస్యల పట్ల ఖాళీ ఇతర కుటుంబ సమస్యల పట్ల గాని అప్పుడప్పుడు బస్సు ప్రయాణం చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నందున ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచన చేసి పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వర్తింప చేయాలని,ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల పేరుతోటి రావడంతో పురుషుల్లో ఒకింత, ప్రభుత్వ వ్యతిరేకత వెల్లానుకుంటుందని, ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పించడం ద్వారా బస్సుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడి పురుషులు ఇబ్బంది పడుతున్నారని, అందువల్ల కొన్ని ప్రత్యేకమైన మహిళా బస్సు ఏర్పాటు చేసి ఆ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న మాదిరిగానే ఒంటరి పురుషులకు కూడా పెన్షన్ అందించాలని భర్త చనిపోతే భార్య ఎలాగోలా జీవిస్తుందని, అదే భార్య చనిపోయిన భర్త జీవితం దుర్భరం అవుతుంది అన్న విషయాన్ని గమనించి భార్య చనిపోయిన పురుషులు కూడా ఒంటరి పురుషుల పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణాలు బలి

- డీసీఎం ని ఢీకొన్న బైక్
- ప్రమాదస్థలిలో ఒకరు మార్గ మధ్యలో మరొకరి మృతి
- నిత్యం నెత్తురోడుతున్న రహదారి 65




**చిట్యాల, విశాలభారతి:** జాతీయ రహదారి 65 నిత్యం నెత్తురోడుతుంది. నిర్లక్ష్యం, తొందరపాటు వెరసి రెండు ప్రాణాలు బలయ్యాయి. పూర్తి వివరాలలోకి వెళ్తే చౌటుప్పల్ మండలం పరిధిలోని శ్రీని ఫార్మా కంపెనీలో ఉష లేబర్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేంద్ర కుమార్ (23), పంకజ్ (24), ప్రమోద్ (23) లు పనిచేస్తున్నారు. 17శుక్రవారం రోజు తెల్లవారు జామున TS 08 HX 5504 నంబర్ గల బైక్ పై ముగ్గురు వెలిమినేడు నుండి కంపెనీకి వెళ్తుండగా 06.50ని.ల ప్రాంతంలో రోడ్డుపైAP 39 W 6165 నంబర్ గల డీసీఎం ఎలాంటి సిగ్నల్స్ పాటించకుండా ఆపడంతో వెనుకనుండి దీకొట్టడంతో బైక్ నడుపుతున్న సురేంద్ర కుమార్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడే మరణించడం జరిగింది. తీవ్రంగా గాయపడిన పంకజ్, ప్రమోదులను చౌటుప్పల్ లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి అక్కనుండి ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రమోద్ మరణించడం జరిగింది. మృతుని అన్న సంత్ లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లింగయ్య తెలిపారు.



# దారి తప్పుతోన్న వంటగ్యాస్

**అశ్వాపురం, విశాలభారతి** : మండలంలోని ప్రధాన రహదారిలో వ్యాపార పరంగా హోటల్లు, టిఫిన్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, తినుబండారాల కేంద్రాలు పెద్ద మొత్తంలో ఏర్పడుతున్నాయి. వాటిని వాడేందుకు మాత్రం గృహ అవసరాల వంట గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తుండడంతో వంట గ్యాస్ పక్కదారి పడుతోంది. ప్రధానంగా వాణిజ్య సిలిండర్లను వాడాల్సి ఉండగా అలాంటి నిబంధనలో ఏమీ పట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గృహావసరాల వారికి కొరత ఏర్పడే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ రూపంలో 500 రూపాయలను పేదవారికి అందిస్తోంది. అదే పేదవాడి బలహీనతను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన గ్యాస్ సిలిండర్లను డబ్బు ఎరగా చూపించి రెస్టారెంట్లో, హోటల్స్ లో, నూడిల్స్ పాయింట్ల లో విచ్చల విడిగా వినియోగిస్తున్నారు.ఇది అంతా బాహటంగానే జరుగుతున్నా నియంత్రణ చర్యలు మాత్రం శూన్యం.ఒక సామాన్య నలుగురు ఉన్న కుటుంబానికి ఒక సిలిండర్ దాదాపు రెండు నెలల వరకు వస్తుంది ఈ లెక్కన ఒక్క కుటుంబ ఏడాదికి ఆరు మాత్రమే వినియోగిస్తోంది డొమెస్టిక్ సిలిండర్ 14.2 కిలోలు, కమర్షియల్ 19 కిలోలు ఉంటుంది గ్రామాల్లో చాలావరకు 14.2 కిలోల గ్యాస్ ని ఎక్కువగా వాడుతుంటారు, వీటిలో కొన్ని ఉజ్వల పథకం కింద సరపరా చేసినవే ఉన్నాయి. ఇదే అదునుగా తీసుకున్న కొందరు వాటిని వారి నుంచి కొనుగోలు చేయడం లేదా ఎంతో కొంత నగదు ఇచ్చి గృహావసర సిలిండర్లను తీసుకొని ఇష్ట రీతిన వాడుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్ రీఫిలింగ్ చేస్తే కిలోకి చాలా తక్కువ ఖర్చు వస్తుంది, అదే కమర్షియల్ అయితే 100 రూపాయలకు పైనే చెల్లించాల్సి ఉంటుంది. సదరు వ్యాపారులు వాణిజ్య సిలిండర్లకు బదులుగా ఇళ్లలో వాడే వాటిని వినియోగిస్తూ పెద్ద మొత్తంలో పక్కదారి పట్టిస్తున్నారు. ఫలితంగా చాలా కమర్షియల్ సిలిండర్లు నిల్వలు మిగిలిపోయే పరిస్థితి నెలకొంది.

# ఎవరో ఈ బిడ్డడు ? ఎందుకు ప్రజా ఆరాటం !

- 30 ఏళ్లుగా.. పోరాటాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉద్యమనేత
- దళిత,గిరిజన, బహుజన పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి



**మహబూబాబాద్, విశాలభారతి:** ఎంతో మంది పేదలకు, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం బాసటగా నిలుస్తూ విద్యార్థి దశ నుంచే అన్యాయాన్ని ఎదిరిస్తూ 30 ఏళ్లుగా ప్రజా పోరాటాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గిరిజన యువ నాయకుడు, ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుగులోత్ భీమా నాయక్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి శివారు చంద్య తండాకు చెందిన గుగులోత్ భీమా నాయక్ తన విద్యార్థి దశ 1995లోనే అన్యాయాన్ని ఎదిరిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి శ్రీకారం చుట్టారు. అక్కడి నుంచి విద్యార్థి నాయకుడిగా మొదలైన ఆయన ఉద్యమ ప్రస్థానం 30 ఏళ్లుగా అనేక ప్రజా పోరాటాల వైపు మలుపు తిప్పింది. చదువుతూ పోరాడి చదువు కోసం పోరాడిన విద్యార్థి నాయకుల్లో మానుకోట ప్రాంతంలో అతనొకరు అని చెప్పక తప్పదు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి అనేక పోరాటాలు నిర్వహించారు. అనేక కష్టానష్టాలను చవిచూసిన అదరక బెదరక రాజ్యంపై తిరగబడిన గొప్ప ఉద్యమ నేపథ్యమే ఆయనది. మానుకోట ఉద్యమ పేజీలో అతనిది చెదిరిపోని పోరాట చరిత్ర చెప్పక తప్పదు. తన ఉద్యమ ఆశయాలను సాధించేందుకు తన కుటుంబ సభ్యులందరినీ సైతం ఉద్యమ బాట పట్టించిన ఒక గొప్ప సంఘసంస్కర్త భీమా నాయక్. 30 ఏళ్లుగా తన ఉద్యమ కాలంలో ఏనాడు కూడా లాఠీలు, తూటాలకు భయపడకుండా ప్రజా పోరాటాలే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాడు. అనేక కష్టానష్టాలను ఎదురు నిలిచారు. విద్యార్థి నాయకుడిగా అనేక కేసులు పెట్టారు. పేద ప్రజలు ఇంటి స్థలం కోసం గుడిసె పోరాటంలో జైలు జీవితం గడిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కేసులయ్యాయి. ఇలా అనేక కష్టాలు వచ్చినా ఏనాడు కూడా జంక లేదు. ప్రజా పోరాటాలను ఆపలేదు. నిత్యం పేద ప్రజల హక్కుల కోసమే ఉద్యమిస్తునారు. గిరిజన జాతి జాగృతి కోసం అన్యాయానికి ఆహుతి అయిపోతున్న గిరిజన జాతిని జాగృతం చేయడానికి 500 తండాలు. 1000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గిరిజనులను వారి హక్కుల గురించి అవగాహన కల్పించి చైతన్యం కలిగించారు. ప్రభుత్వం గిరిజనులకు కల్పించాల్సిన సంక్షేమ పథకాలపై ప్రజా ఉద్యమాన్ని లేవనెత్తారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి,పాడి పశువుల దుర్మరణం

- నేలమీద ట్రాన్స్ఫార్మర్లు, వేలాడే విద్యుత్ తీగలు



**గార్ల, విశాలభారతి:** మండల పరిధిలోని,ఏజెన్సీ గ్రామాలతో పాటు గార్ల మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల పూమ్యాతండాలో ఈమధ్య నేలన వేలాడే విద్యుత్ తీగలతో, భూమిపై కూర్చోబెట్టిన ట్రాన్స్ఫార్మర్లతో రైతుల గేదెలు, పాడి పశువులు విద్యుదాఘాతంతో మరణిస్తున్నాయి. సరైన పర్యవేక్షణ లేమితో రైతులు, ప్రజలు ఎంత విన్నవించినా పట్టించుకొనే స్థితికి దూరమైన విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో నిత్యం మూగజీవాలు శాశ్వతంగా మూగబోతున్నాయి. మండలం లోని అన్ని గ్రామాలలో పటిష్టమైన విద్యుత్ లైనులను ఏర్పాటు చేసి, తక్షణం స్పందించాల్సిన అధికారులు, నేడు వారి నిర్లక్షంతో జంతుజాలం చనిపోతున్నా పట్టించుకోకపోతే, రేపు మనుషుల ప్రాణాలకూ దిక్కుండదు. కావున మండలంలో విద్యుత్ శాఖలో నెలకొన్న అలసత్వాన్ని, నిర్లక్షాన్ని సంబంధిత పై అధికారులు తక్షణం నివారించకపోతే, మరింత ప్రమాదాలకు మండల ప్రజానీకం మూల్యం చెల్లించాల్సిన దుఃస్థితి దాపురిస్తుంది. అలాగే నేటి దాకా కరెంటు షాకుతో మరణించిన పాడి పశువుల రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. మరియు విద్యుదాఘాతాలు సంభవిస్తున్న లైనులను, ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి వెంటనే సరిచేయాలని లేనియెడల,మా పార్టీ తరపున ఆందోళనలను చేసి సంబంధిత శాఖవారి మొద్దు నిద్దురను విదిలిస్తామని తెలియజేస్తున్నాము.



# అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు

- విద్యుత్ స్తంభంకు ఢీకొని బోల్తా పడిన ఆటో

**కోదాడ, విశాలభారతి:** ఆర్ అండ్ బి విద్యుత్ అధికారుల నిర్లక్ష్య మూలంగా శుక్రవారం మునగాల మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామ శివారులోని రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభంకు ఆటో ఢీకొని స్థంభం విరిగిన సంఘటన చోటుచేసుకుంది. స్తంభంకు ఆటో ఢీ కొట్టి పల్టీ కొట్టడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్తంభం పై ఉన్న వైరు రోడ్డుపై పడడంతో ఎటువంటి రాకపోకలు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో మునగాల నుండి కి దొరకడంకు రోడ్డు పనులు చేస్తున్న గుత్తేదారులకు, విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులకు కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం గ్రామ ప్రజలు అనేకమార్లు మొరపెట్టుకున్న అధికారులు పెడచెవిన పెట్టడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. గుత్తేదారుల నుండి ముడుపులు తీసుకుని రోడ్డుపై ఉన్న స్తంభాలను, తాటి చెట్లను తొలగించకుండా ఆయా శాఖల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు వేసిన కొన్ని నెలలకి రాత్రిపూట ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి స్తంభంకు గుద్దుకొని స్వల్ప గాయాలతో బయటపడ్డారు మరోమారు శుక్రవారం ఆటో ఢీకొని స్థం విరిగి రోడ్డు గడ్డంగా పడింది. ఇకనైనా అధికారులు కన్నులు తెరిచి రోడ్డుపై ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను, తాటి చెట్లను తొలగించి ప్రమాదాల భారీ నుండి తప్పించాలని ప్రజలు అధికారులు కోరుకుంటున్నారు.



# జూన్ 5 నాటికి పాఠశాల పనులు పూర్తి చేయాలి

- పాఠశాలలో పరిశుభ్రత, బాధ్యత గ్రామ పంచాయతీలదే

**సూర్యాపేట, విశాలభారతి:** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేసి జూన్ 5 నాటికల్లా పూర్తి చేసి పిల్లలకు అందించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న పనులు వెగవంతం చేయాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. పనులను నాణ్యమైన మెటీరియల్ కొనుగోలు చేసి పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో ముఖ్యంగా త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, విద్యుత్తు పాఠశాల గదిలోని బ్లాక్ బోర్డుల పనులను త్వరగా పూర్తిచేసి అందజేయాలన్నారు. పాఠశాలలో పారిశుధ్యం పనులు గ్రామపంచాయతీ సిబ్బంది చూడాలని, వారిదే బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటం గమనించిన కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ అనిత పై అసహనం వ్యక్తం చేశారు. ప్రహరీ ఒకచోట కూలిపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ టి డబ్ల్యూ ఐ డి సి ఏఈ రమేష్ కు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు టీఎస్ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు 533 పాఠశాలలు గుర్తించగా 506 పాఠశాలలో గ్రౌండ్ చేయడం జరిగిందని ,ఇప్పటివరకు 165 పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఏఈ రమేష్ కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీ అనిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ధర్నా

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా రైతు సంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య ఇరువురు మాట్లాడుతూ రైతులు దాదాపు నెల 15 రోజుల నుండి మార్కెట్లో ధాన్యం బోసి పడి కాపులు కూర్చుంటున్నారని రైతులు కొనుగోలు చేయడంలో లాలీలు తీసుకొచ్చి ధాన్యం తీసుకుపోవడంలో కాంట చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని నిన్న రాత్రి కురిసినటువంటి వర్షానికి ధాన్యము తడిసి ముద్దాయి నీళ్లలో అనేక కుప్పలు కొట్టుకుపోయాయని ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకుని మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక నిర్లక్ష్యం వహిస్తే 65 నెంబర్ జాతీయ రహదారి నిర్వచనం చేస్తారని హెచ్చరించారు. రైతులు అనేక ఇబ్బందులు పడి పండించినటువంటి పంట అటువంటి పంటను పంటను ఎన్ని రోజులు కాపలా ఉన్నారు. అదే విధంగా ధాన్యము అమ్మడానికి కూడా అదే విధంగా కాపలా కాయవలసిస్తున్న రైతాంగం ఆవేద చెందుతున్నారని వారికి సరి అయిన న్యాయం ప్రభుత్వం వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు కరుణాకర్,ఉష్కాగుల శీను,బత్తుల దాసు,బావుండ్ల పెల్లి స్వామి, బత్తుల లక్ష్మయ్య, కార్యదర్శులు నెల్లికంటి నరసింహ, బొమ్మ కంటి కృష్ణ,గుణముని రాములు, కలకుంట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

- వినోద్ కుమార్ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్

**రాజంపేట, విశాలభారతి:** మాజీ మంత్రి వర్యులు కిర్తిశేషులు పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ గౌరవనీయులు పసుపులేటి పవన్ కుమార్ మీద అభిమానంతో ఆయన ఉద్యమాల ద్వారా ప్రశ్నించే గొంతుకగా యావత్ అట్టడుగు సమాజానికి చేసిన మేలును ఒక ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతున్నాడు. ఈ పసుపులేటి పవన్ కుమార్ అభినందించడం అయన జీవితంలో ఒక మధుర స్వప్నం, చారిత్రక గుర్తు వుంటుంది . పవన్ కుమార్ మాటలు అయన ఎంతగానో ప్రేరణకు గురి చేశాయని ఉక్కిరబిక్కిరైండు ఈ జన్మకు ఇది చాలు అంటున్నాడు ఆ మహానుభావున్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. వెల కట్టలేని చారిత్రాత్మక జ్ఞాపకం అంటున్నాడు మానవ సేవయే మాధవ సేవగా భావిస్తూ మదర్ థెరీసా స్పూర్తితో సమాజ సేవకే ఈ జీవితం అంకితం అంటున్న ఈ అన్నగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం చెందిన వినోద్ కుమార్ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటూ వినోద్ కుమార్ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, అనాధలకు, కుష్టి రోగులకు తన శక్తమేరకు ఆహార రూపంలో గాను, వస్త్ర దాన రూపంలో సహాయం చేయడమే కాకుండా వారి ఆలన పాలనతో పాటు తన స్వంత ఖర్చులతో లేక ఎవరైనా సహాయం చెస్తే వారి పేరుతో తానే అమ్మగా నాన్నగా బంధువుగా తానై అన్నీ సమీకరించి వాళ్ళకి సమాజంలో గొప్పగా బ్రతికేలా తీర్చి దిద్దుతారు.



# పెడింగ్ బిల్లులు విడుదల చేయాలి

- డా.ఎస్.ఎమ్. హుస్సేని ముజీబ్

**హైదరాబాద్, విశాలభారతి:** టీ.ఎన్.జి.ఓస్. యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎమ్. హుస్సేని ముజీబ్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కార్యవర్గ సభులు (45) యూనిట్స్ అధ్యక్షులు మరియు కార్యదర్శులతో గృహకల్ప కార్యాలయంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా లోక్ సభ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహిస్తూ చనిపోయిన ఉద్యోగుల ఆత్మ శాంతి కొరకు ఒక్క నిమిషం మౌనం పాటించి శ్రద్ధంజలి ఘటించారు. ముఖ్యంగా మే 22న జరిగే కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశంలో కార్యదర్శిగా డా.ముజీబ్ ని నియమించాలని ప్రతిపదించారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, 2023 పీ.ఆర్.సీ, హెల్త్ కార్డ్, పెండింగ్ మెడికల్ రెయింబర్స్మెంట్ బిల్స్, జి.పీ.ఎఫ్ బిల్స్, సరెండర్ లీవ్ బిల్స్ మరియు ఇతర ఉద్యగుల ముఖ్య అంశాల పై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇస్తున్న ఆరు గ్యారంటి పథకాలు మాదిరిగా ఉద్యోగుల కొరకు ఒక్క గ్యారంటి పథకం ఇవ్వాలని డా.ముజిబ్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, హరిబాబు, వైదిక్ శాస్త్ర, బోలిగిద్ద శంకర్, గీత సింగ్, ముహమ్మద్ వహీద్,

మాజీ సభ్యులు ప్రభాకర్, శ్రీమతి జానకి పాల్గొన్నారు

## అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్



**మహబూబాబాద్ విశాలభారతి:** కోనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యంను వెంటనే కాంటాలు పెట్టాలని, తడిసిన దాన్యాన్ని ప్రభుత్వం కోసుగోలు చేయాలని, అకాల వర్షాల నుండి రైతాంగాన్ని అదుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ.. నిన్న కురిసిన భారీ అకాల వర్షం వలన కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసిపోయిందని, తేమశాతం అధికంగా వస్తుందనే పేరుతో కాంటాలు పెట్టడం లేదని, టోకెన్ పద్ధతి పేరుతో కాంటాలను ఆపడం వలన రైతులు ఇప్పుడు అకాల వర్షం బారిన పడి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వెంట వెంటనే కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుందని, దానివలన వారాల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం బాధ్యత ప్రభుత్వాన్ని దేనని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతంలో మరో నాలుగు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తు న్నందున తేమశాతం పేరుతో సంబంధం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు పెట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కాంటాలు పెట్టని ఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



## సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి

**తొర్రూర్, విశాలభారతి:** ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ మాదాపూర్ లోని దస్పల్ల హోటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంధం సతీష్ నేతృత్వంలో సోషల్ మీడియా కార్యకర్తలు ఈ ఆత్మీయ సమ్మేళలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్న రేవంత్ రెడ్డి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంధం సతీష్ మాట్లాడుతూ మా జీవితంలో ఏదో మధురమైన క్షణం మాకు ఇచ్చిన మాట ఇచ్చిన ప్రకారంగానే మాతో కలిసి భోజనం, ఫోటో సెషన్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఇలా నిబద్ధత కలిగిన సేవా గుణం కలిగిన ప్రజానాయకుడు మేము ఇంతవరకు చూడలేదని వారు అన్నారు. ఈ అవకాశం కల్పించిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం నాడుజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు డిఫాల్టర్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం లో 202121 రబీ కాలమునకు సంబందించిన మిల్లులు డిఫాల్ట్ కావడం వలన, వారు కట్టవలసిన (25%) పెనాల్టీ కి సంబందించి బ్యాంకు గ్యారంటీ కట్టమని ఆదేశించారు. జిల్లాలో వడ్లు కొనుగొలు ప్రక్రియ వేగవంతం చేయగలరని సంబంధిత మిల్లాలకి సూచించారు.అకాల వర్షాల నుండి ధాన్యంను తడవకుండా జాగ్రత్త పడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 202324 సంబందించిన సిఎంఆర్ డెలివరీస్ ను వేగవంతం చేయాలని మిల్లర్ల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి యం సివిల్ సప్లయ్ కృష్ణ వేణి,సంబంధిత అధికారులు , మిల్లర్లు పాల్గొన్నారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

- విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

**మరిపెడ, విశాలభారతి:** కాలజ్ఞాన ప్రధాత, జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాన్ని మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వ బ్రహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామివారు సజీవ సమాధి విశిష్టలోకి వెళ్లిన రోజు కావడంతో మరిపెడ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి. వీరబ్రహ్మేద్రస్వామి గోవిందమాంబ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి విశ్వబ్రహ్మణులు హాజరై స్వామి వారికి మంగళ హారతి సమర్పించారు. జగద్గురు, జగత్ విఖ్యాత శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సజీవ సమాధి నిష్టవహించి 330సంవత్సరాలు పూర్తి చేసుకుని 331వ సంవత్సరంలోకి అడుగు పెట్టారని, వీరబ్రహ్మేద్రస్వామి వారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వారు కోరారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు అనుముల సుధాకర్, ఉపాధ్యక్షులు కొరవి మధు, ప్రధాన కార్యదర్శి దాసరోజు రమేష్, కోశాధికారి/మోత్కూరి చంద్రమౌళి, రమణ, సతీష్, రాజేష్, శంకరయ్య, తాడూరి రమేష్, మోత్కూరి రవి, అనుముల శ్రీనివాస్, అనుముల బ్రహ్మం, రవి, ఉపేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 న జిల్లా స్థాయి చదరంగ పోటీలు

**సూర్యాపేట, విశాలభారతి:** ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో అఫిషియల్ చెస్ సెలక్షన్స్ ఫర్ స్టేట్ సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రం లోని స్థానిక కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ హాల్, తాళ్లగడ్డలో మే నెల 19వ తేదీన (ఆదివారం) ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్7,13,మరియు17 సంవత్సరాలలోపు బాలబాలికలు ఈ నెల 19 న ఆదివారం ఉదయం 10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి కప్స్ మరియు మెడల్స్ ఇవ్వడంతో పాటు హైద్రాబాద్ లో జరిగే రాష్ట స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు యల్. సతీష్‌కుమార్ సెల్ : 8555008996, 9394753343 సంప్రదించాలని కోరారు.

## బీహార్ కార్మికులకు పెరిగిన 12 శాతం అమలు చేయాలి

- ఐఎఫ్,టి,యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్.



**కేసముద్రం విశాలభారతి:** మార్కెట్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం హమాలి యూనియన్ అధ్యక్షులు మిట్టకడుపుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శివారపు శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేసముద్రం మార్కెట్ పరిధిలోని కార్మికులకు జరిగిన వేతనాలు అమలు చేయడంలో వ్యాపారుల మొండివైఖరి వీడాలని 31 డిసెంబర్ 20, 23న, జరిగిన అగ్రిమెంట్ ప్రకారం 1 జనవరి 2024 నుండి అమలు కావలసిన నూతన రేట్లను కొంతమంది వ్యాపారులు అమలు చేయకుండా కార్మికుల శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. ఈ అగ్రిమెంట్లో లోకల్ కార్మికులతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా కొంతమంది బీహార్ కార్మికులు కూడా ఈ మార్కెట్ను నమ్ముకుని జీవిస్తున్నప్పటికీ వారికి నూతన రేట్లు అమలు చేయకుండా లోకల్ వాళ్లను మరియు ఎప్పటి నుండో ఉంటున్నటువంటి బిహారి కార్మికులను సైతం వెళ్లగొట్టి కొత్తవారిని తీసుకొచ్చుకుంటామని కొంతమంది వ్యాపారస్తులు మేము తక్కువకే చేయించుకుంటాం మీకేం కడుపునొప్పి అంటు బెదిరింపులకు దిగుతున్నారని వారన్నారు. బీహార్ కార్మికులు పనిచేస్తున్నటువంటి చోట లోకల్ కార్మికుల పని కోల్పోతున్నప్పటికీ సీజన్ రాగానే ఇబ్బంది ముబ్బడిగా బీహార్ కార్మికులని ఎలాంటి అనుమతులు లేకుండా బీహార్ కార్మికుల్ని ఎలాంటి అనుమతులు లేకుండా దిగుమతి చేసుకొని తమ ఇష్టానుసారంగా కార్మికులను ఇబ్బంది పెడుతూ వారి పొట్ట కొడుతున్నారు. జనవరి ఒకటి నుండి అమలు చేయవలసిన రేట్లు అమలు చేయకుంటే కార్మికులతో ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికే అనేకసార్లు ఛాంబర్ అధ్యక్షులు శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి గారికి మొరపెట్టుకున్నప్పటికీ కొంతమంది వ్యాపారులు మొండి చేస్తున్నారని వారి వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఈ విషయపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులకు తగు న్యాయం చేయాలని కోరారు. కార్మికులకు రావలసిన డబ్బులు యధావిధిగా ఇవ్వనట్లయితే ప్రత్యక్ష ఆందోళనకు ఐ ఎఫ్ టి యు యూనియన్ పూనుకుంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న కార్యదర్శి బండి రాజు బీహార్ కార్మికులు సోహన్ యాదవ్, చందన్ కుమార్ యాదవ్, అస్లోక్ యాదవ్, హౌ దేశ్ కుమార్ యాదవ్, రాజ్ బలి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతి చెందిన పాడి గేదె

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ



**బయ్యారం, విశాలభారతి:** మండలంలో కురిసిన అకాల వర్షంతో పిడుగు పడి వెంకట్రాంపురం గ్రామానికి చెందిన జక్కుల తిరుపతయ్య పాడిగేదే మృతి చెందడం జరిగింది. నిన్న సాయంత్రం గేదె పాలు తీసి ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటి కె తమ జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడే పాడి గేదె పిడుగుపాటుతో మృతి చెందడం వలన రైతు జక్కుల తిరుపతయ్య కంటతడి పెట్టు కుంటూ నా కుటుంబానికి ప్రతిరోజు ఆదాయాన్ని సమకూర్చే పాడి గేదే మృతి చెందడం వలన 70 వేల రూపాయల విలువచేసే గేదె సంవత్సరం కాలం పాల మీద వచ్చే ఆదాయాన్ని కోల్పోయానని తీవ్ర ఆవేదన చెందుతున్న రైతును ఆర్థికంగా ఆదుకోవాలని. మే 4వ తారీఖున మధ్యాహ్నం బయ్యారం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త గుంపు గ్రామానికి చెందిన పొడుగు సుమంత్ వయసు 35 సంవత్సరాలు పిడుగు పడి మృతి చెందడం జరిగింది. సుమంత్ కు భార్య ఇద్దరు చిన్నపిల్లలు పేద ఆదివాసీ కుటుంబం ఆ కుటుంబాన్ని కూడా హార్ధికంగా ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నినందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో పిడుగులు పడకుండా తగిన టెక్నాలజీని ఉపయోగించి నివారణ చర్యలు తీసుకోవాలని పాడి గేదెలకు. పశువులకు గ్రామాలలో ఇన్సూరెన్స్ చేసి నెంబర్లు కూడా ఇచ్చారని అయినా ఇన్సూరెన్స్ పథకం ద్వారా నష్టపోయిన గేదెలకు. పశువులకు నష్టపరిహారం రావడం లేదని అన్నారు. అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపిదే విజయం

- ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో బిజెపి పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టభద్రుల ఎన్నికలలో బిజెపి బలపరుస్తున్న అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిదే విజయమని, అందుకోసం సూర్యాపేట జిల్లాలోని బిజెపి కార్యకర్తలు ప్రణాళికతో పనిచేయాలని పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జ్ , పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలో జరిగిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి , సంక్షేమం పెద్దఎత్తున జరిగిందని అన్నారు. తెలంగాణలో గత పదేళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణ జరిగిందని చెప్పారు. భువనగిరి లో ఎయిమ్స్ ను కేంద్రం ఏర్పాటు చేసిందని అన్నారు. కరోనా సమయంలో పేదలకు అండగా నరేంద్ర మోడీ నిలిచారని, ఇప్పటికీ ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నారని అన్నారు. మోడి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్క పట్టభద్ర ఓటరుకు వివరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడిన విధంగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పనిచేయాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో పార్టీ కోసం ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థికి వేయాలని, బ్యాలెట్ పేపర్ మీద ఒకటి అని తెలుగులో వ్రాయాలని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బిజెపి కి పడేవిధంగా పనిచేయాలని అన్నారు. శాసనమండలి కి ప్రేమేందర్ రెడ్డి ని పంపిస్తే , నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలి లో ప్రశ్నిస్తారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియం రామచంద్రయ్య, కర్నాటి కిషన్, కెవిఎస్ రత్నం, రవి, లక్ష్మణ్, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం

**సూర్యాపేట, విశాలభారతి:** ఉప్పు వాడకం అధికం కావడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్య సిబ్బందికి బీపీ పరీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా మాట్లాడుతూ రక్తపోటుని తరచుగా పరీక్షించుకోవాలని , అధిక రక్తపోటు ఉన్నవారు ప్రతిరోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. రోజుకు ఒక టీ స్పూన్ కంటే ఎక్కువ ఉప్పు తింటే రక్తపోటు పెరుగుతుందని తెలియజేశారు. ఉప్పు వాడకాన్ని తగ్గిస్తే ఏటా లక్షల మంది ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చని తెలిపారు. 5 గ్రాముల పరిమితి కంటే ఉప్పు తీసుకుంటే అధిక ముక్కు ఉంటుందని ఎక్కువ ఉప్పు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల అన్నాశయ క్యాన్సర్, ఊబకాయం, ఆస్టియో పోరోసిస్, మెనియర్స్, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. అధిక ఉప్పు వాడకం వల్ల బీపీ పెరిగి మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. తాజా, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం తినడం ద్వారా ఉప్పు వాడకాన్ని తగ్గించొచ్చని సూచించారు. జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ జయ శ్యాంసుందర్ , సాంబశివరావు, అంజయ్య, శ్రీనివాస్ , యమున, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాలల్లో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి

- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**మహబూబాబాద్, విశాల భారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.




## పాఠశాలలు ప్రారంభంలోగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్

**వనపర్తి విశాల భారతి:** జిల్లా పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో అమ్మ ఆదర్శ పాటశాల, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ , ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వరి కొనుగోలు, సి.యం.ఆర్. ధాన్యం అప్పగింత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో 537 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 183 పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమం కింద మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా 317 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పనులు గుర్తించి మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన నడుస్తున్నాయని తెలిపారు. పాఠశాలకు అవసరమైన విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాలకు పునఃప్రారంభం అయ్యేలోగా పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి కొనుగోలు కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యం వర్షాలకు తడిచి నష్టపోకుండా ఎప్పటికప్పుడు సేకరించిన ధాన్యాన్ని తరలించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిల్లర్ల ద్వారా సి యం.ఆర్ ధాన్యం అప్పగింత పై పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## పి హెచ్ సినీ ఆకస్మికంగా సందర్శించిన డాక్టర్ కళావతి బాయి

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి మల్యాల PHC పరిధిలోని వీరారం తండను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వీరారం తండాలో ఆర్. బి.ఎస్.కె బృందము ఎలా పనిచేస్తున్నారు.ఎలా పరీక్షించి మందులు, సలహాలు ఇస్తున్నారని పరిశీలించారు. తండాలో ఫ్రైడే డ్రై డే ను నిర్వహిస్తున్న సిబ్బంది కి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వీరారం తండాలో తీవ్రమైన పోషకాహారం లోపంతో బాధపడుతున్న రెండుసంవత్సరాల అబ్బాయిని గుర్తించి వెంటనే ఎం జి ఏం లోని ఎన్ ఆర్ సి విభాగానికి మెరుగైన సేవల కొరకు పంపించడం జరిగింది. అనంతరం మహబూబాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరధి లోని బెస్త బజార్ సబ్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది , సబ్ సెంటర్ సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ లను రికార్డు లను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తున్న సిబ్బందిని పరిశీలించిమరింత మెరుగైన సేవలు అందించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే ఈ వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి వివరించాలని సిబ్బందికి వివరించారు. కావలసినన్ని మందులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి బి.కళావతి భాయి వెంట డాక్టర్. ఎ.అంబరీష డిప్యూటీ డి ఏం హెచ్ ఒ, డాక్టర్ కుమార్, రమ పి డి ఎం ఓ, శ్రీనివాస్,ఎస్ యు ఓ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షికోత్సవాలు

**హైదారాబాద్, విశాల భారతి** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షికోత్సవ కార్యక్రమం స్థానిక అచ్యుత్ రెడ్డి మార్గ్ లోని వీరబ్రహ్మం మందిరంలో 35వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ (మాజీ), ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనా చారి పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం పూజ ఉత్సవాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్, యువజన నాయకులు ముఠా జైసింహ, డాక్టర్ లాల్కోట వెంకటాచార్యులు, వేములవాడ మదన్మోహన్ ,అడిక్మెట్ డివిజన్ కార్పొరేటర్ సునీత ప్రకాష్ గౌడ్, అడిక్మెట్ మేర సంఘం బీఆర్ఎస్ నాయకులు టైలర్ శ్రీనివాస్, సురేందర్, నేత శ్రీనివాస్ అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పంద్రాగస్ట్ తర్వాత రుణమాఫీ చేసి తీరుతాం

- రుణమాఫీ చేస్తా అన్న మీ వక్రబుద్ధి ఏమైంది...
- పత్రిక సమావేశంలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు




**వనపర్తి విశాల భారతి:** పంద్రాగస్టు తర్వాత రైతుల రుణమాఫీ చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, రైతు కుటుంబంలో జన్మించిన ఆయన రైతుల గోస వారికి తెలుసని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేసిన రైతుల పక్షాన నిరసన కార్యక్రమాన్ని చేయడం విడ్డూరంగం ఉంది అన్నారు. దశబ్ద కాలంగా బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల పక్షాన నిలబడి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు మోసం చేయడంతోనే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో తెచ్చారని గుర్తు చేశారు. సన్న ఒడ్లు, దొడ్డు ఒడ్లని తేడా లేకుండా బోనసిస్తామని ప్రకటించామన్నారు. బిఆర్ఎస్ నాయకులు దొడ్డి వడ్లకు బోనస్ ఇవ్వడం లేదని చెప్పడం హాస్యపదంగా ఉందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలులో ఉన్నందున గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని, జూన్ ఆరువ తేదీ తరువాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసితీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ , మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారు మట్టి మరిచారు

- ప్రమాదకరంగా నూతన సిసి రోడ్లు

**కోదాడ, విశాలభారతి:** మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు భాగంగా ఉపాధి హామీ పథకం కింద కొన్ని లక్షల రూపాయలతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మంజూరు చేయించినటువంటి సిసి రోడ్లు డ్రైనేజీలు పనులు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా రోడ్డు ఇరువైపులా మట్టి తొలకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. రోడ్లు వేసిన గుత్తేదారులు వాటిపై కూలింగ్ కోసం గడ్డి, వాటరింగ్ కూడా చేయని పరిస్థితి నెలకొంది. రోడ్డు ఇరువైపులా మట్టితో రాకపోవడంతో వాహనాలు రాకపోకలు ఇబ్బందిగా మారాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ గుత్తేదారులు ఇకనైనా మట్టి పోసి ప్రమాదల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.





# బండారు రాధాకృష్ణ మృతిపై పుర కౌన్సిల్ సంతాపం

- ప్రజల గొంతుక కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి ప్రజల గొంతుకగా పిలువబడే కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ అనారోగ్యం రీత్య మృతి చెందడం అందరిని కలచివేసిందన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్ మృతి పట్ల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకల మహేష్ మాట్లాడుతూ.. 31వ వార్డ్ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ ప్రజల, పాశుద్ధ్య కార్మికుల పక్షపాతిగా ఉంటూ ఎన్నో సేవలందించారని కొనియాడారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిదని గుర్తు చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సంతాప కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మాజీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాటికి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, పలువురు కౌన్సిలర్లు, ఆఫీస్ సిబ్బంది బాల గోవిందు, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ కాలజ్ఞాని వీరబ్రహ్మాం..

- బ్రహ్మాం మాట వినండి వారి బాటనే నడవండి

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రజావాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ మాట్లాడుతూ.. దివ్య ఆత్మ స్వరూప జ్ఞానం స్వరూపుడు త్రికాలజ్ఞాని దివ్యకాల జ్ఞాన ప్రబోధకుడు సాక్షాత్కరించిన మహా దైవం మహా మహితుడు త్రిమూర్తి స్వరూపుడైన శ్రీ శ్రీ విరాట్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు దేశ, జాతి, మత ,వర్ణము మూడులకుబుద్ధి చెప్పాడు. మానవజాతి అంత సమానమని చెప్పి తనుఆచరించి చూపించిన దివ్య శక్తి పారాయణుడు, వీరస్వామి, వీరంబొట్ల, వీరయ్య వీరబ్రహ్మం, వీరేంద్ర స్వామి అను పేర్లతో పిలవబడి భవిష్యత్ కాలం జ్ఞానాన్ని ప్రజలందరికి వివరిస్తూ దేశ సంచారం చేసిన మహా ప్రబోధకులు.. ప్రజలందరు జాగ్రత్తగా ఉన్నట్లు చేశారు. వీరబ్రహ్మం తన కాలజ్ఞానంలో భవిష్యత్తు గురించి చెప్పిన విషయాలు చాలా విషయాలు నిజమయ్యాయి. బ్రాహ్మణుడైన అన్నా జయను, దూదేకుల సిద్దయ్య, రెడ్డి కులస్తులు రాలైన గరిమిరెడ్డి అచ్చమ్మ ,పంచముడైన కక్కయ్యను, శిష్యులుగా స్వీకరించి సమతా వాదాన్ని పెంచి సామరస్యాన్ని వేదసారాన్ని పంచిపెట్టిన మహనీయుడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి, కవిశ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, సుధా నర్సింగ్ హోమ్ అధినేత ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు కర్ణాకర్ శెట్టి,వివిధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరికి రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే ధర్నా

**ఇందల్వాయి విశాల భారతి:** వరికి 500 రూపాయలు బోనస్ ఇవ్వాల్సిందేనని డిచ్ పల్లిలో రైతులతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తల్లి తెలంగాణ విగ్రహం వద్ద నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజి రెడ్డి గోవర్ధన్ ధర్నాలో పాల్గొని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రంగులు మారుస్తోందని మండిపడ్డారు. డిసెంబర్ 9న పంట రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఎన్నికల్లో గెలవగానే వంద రోజులంటూ నాటకం ఆడుతోందని అన్నారు. ఇప్పుడు ఆగస్టు 15 లోపు మాఫీ చేస్తామంటూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. వరికి బోనస్ కూడా మాట మార్చడం సిగ్గుచేటన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మండలాల బిఆర్ఎస్ నాయకులు ఎంపీపీ రమేష్ నాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చిలివేరి దాసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాశంకుమార్, మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేందర్ రైతులు పాల్గొన్నారు.



# పాఠశాల పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**బాల్కొండ,విశాలభారతి:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్పరిశీలించారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం పూరణిపేట్,కుప్కల్ గ్రామాలలో ఆయన శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా పాఠశాల ల్లో మౌలిక వసతులు,విద్యుత్ సౌకర్యాలు,లైట్ , ఫ్యాన్ లు,టాయిలెట్ నిర్మాణం పనులతో పాటు త్రాగునీటి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్,ఎఈ మేఘాన తదితరులు పాల్గొన్నారు.



# ముదిమాణిక్యంలో గాలివాన బీభత్సం

- ఇంటిపై విరిగిపడ్డ వేప చెట్టు, ధ్వంసమైన ఇల్లు

**చిగురుమామిడి,విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. గాలి వనతో మండలంలోని ముదిమాణిక్యం గ్రామం అతలాకుతలమైంది. గ్రామానికి చెందిన జక్కుల రాములు మల్లవ్వ ఇంటిపై పెద్ద వేప చెట్టు విరిగిపడడంతో ఇల్లు ధ్వంసం కాగా పెద్ద ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కట్ల లక్ష్మణ్,బోయిని దర్శన్ ఇంటి పైకప్పులు గాలి దుమారానికి ఎగిరిపోవడంతో రాత్రంతా ఇబ్బందులు పడ్డామని పేర్కొన్నారు. గ్రామ శివారులో నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గాలి దుమారానికి చేతికి వచ్చిన మామిడి తోటలు విరగడంతో పాటు,పెద్ద ఎత్తున మామిడికాయలు నేలరాలాయని రైతులు లబోదిబోమంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్,తాజామాజీ సర్పంచ్ జక్కుల రవీందర్ లు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. నష్టపోయిన బాధితులను, రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని జక్కుల రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు జక్కుల రవీందర్, లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శానగొండ రవీందర్, గుడిసె మల్లికార్జున్, పెద్ది వీరయ్య, కాదాసు మోహన్, పెద్ది వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి గోల .. పైసలిస్తేనే తలకోరివి పెడతానంటూ పట్టు



**పాలకీడు, విశాలభారతి:** నేరేడుచర్ల మండల కేంద్రలోని కందులవారి గూడెం గ్రామంలో 80 సంవత్సరాల వయస్సు గల బామ్మ అన్నారోగ్యంతో చనిపోయింది. కొడుకు అంత్యక్రియలు చెయ్యకుండా ఆస్థి కోసం పైసలు ఇస్తే నే అంత్యక్రియలు చేస్తా అని చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. కూతుర్లు కూడా వెళ్లిపోయారు. గత నాలుగు రోజుల నుంచి ఆమే శవం ఫ్రిడ్జ్ లోనే ఉన్నది.ఫ్రిడ్జ్ లోనే నాలుగు రోజుల నుంచి మృదేహం, నవ మాసాలు మోసి పురిటి నొప్పులను భరించినా ఆ తల్లి తల్లి రుణాన్ని తీర్చుకోకపోగా ఆస్తి పంపకాలు కోసం ఆమె కొడుకు, ముగ్గురు కూతుళ్లు తగువులాడుకున్న వైనం,
ఆ కొడుకు ఇప్పుడు మొత్తం ఆస్థి అంత కూతుర్లకు ఇచింది.21 లక్షలు ఆస్థి,20 తులాల బంగారం కూతురు లకు ఇచ్చింది. నాకాడ ఏమి లేవు, నాకు అంత్యక్రియలు కోసం అయ్యే పైసలు ఇస్తేనే తలకోరివి పెడతానంటూ మారం దీంతో కూతుళ్లు తమ ఇళ్లకు వెళ్లిపోగా ఆ అమ్మ మృతదేహం నాలుగు రోజుల నుంచి ఫ్రిజ్లో ఉండిపోయింది. ఇంకా దహన సంస్కారాలు కానీ ఆతల్లి. పంచాయతీ ఎప్పుడు తెగుతుందో అని గ్రామస్తులు ఆవేదన.చివరికి గ్రామ పెద్దలు అంత చేరి పైసలు ఇప్పించి ఆమే అంత్యక్రియలు అయ్యేలా చేసారు.



# భావితరాలకు నైతిక విలువలను నేర్పించాలి

- మహనీయుల స్ఫూర్తి యువత అందిపుచ్చుకోవాలి..
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి :** భావితరాలకు నైతిక విలువలను నేర్పించాలి, సమాజ స్పృహను, మహనీయుల స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కవి వనపట్ల సుబ్బయ్య, సంగిశెట్టి శ్రీనివాస్ లు రచించిన మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయక కవిత్వ సంపుటిని తన స్వగృహంలో శుక్రవారం నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి మహానుభావుల చరిత్ర. వారు అనుసరించిన స్ఫూర్తిదాయక విధానాలు వెలుగులోకి తెస్తూ నేటి ప్రజలకు నైతికవిలువలు అందిస్తున్న వనపట్ల శ్రీనివాస్ అభినందనీయులని అన్నారు. స్వతహాగా తాను పుస్తక పఠనం అలవాటుగా ఉన్నవాని అని పుస్తక పఠనం వల్ల విజ్ఞానంతో పాటు పదిమందికి ఆదర్శంగా నిలిచే నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజ విశ్లేషకులు టెలిఫోన్ బలరాం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కుమార్,సురేందర్,చిట్యాల రాము, నరసింహ, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభ ఎన్నికల్లో గెలుపు ఇండియా కూటమిదే

**వనపర్తి విశాల భారతి:** దేశ వ్యాప్తంగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమీ విజయం సాధిస్తుందని, ఎన్డీయే కూటమీకి ఓటమి ఖాయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం యువనేత రాహుల్ గాంధే దేశ ప్రధాని అవుతారని రాయబరిలో ప్రచారం చేస్తున్న తమకు స్థానికులు బ్రహ్మరథం పడుతున్నారని వెల్లడించారు. ఇప్పటికే బ్యాంకుల, విమానాశ్రయాలను, విద్యా వ్యవస్థ లను ప్రైవేట్ పరం చేశారని రేపు అధికారంలోకి వస్తే అంతా ప్రైవేటుపరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రైతాంగ వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా గాలికి వదిలేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో విప్లవాత్మకంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించగలదని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఈ దేశ ప్రజల మనోభావాలకు.. ఆకాంక్షలకు అనుకూలంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందుతారని, అదే ఉత్సాహంతో రాహుల్ గాంధీ గెలుపు కోసం రాయిబరేలి వచ్చామని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పట్టించుకోని విద్యుత్ శాఖ

- పట్టీ పట్టనట్టుగా విద్యుత్ శాఖ అధికారులు
- ట్రాన్స్ఫర్ చుట్టూ కంచే వేయాలని ప్రజల విజ్ఞప్తి



**విశాల భారతి, ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సబ్ స్టేషన్ కు ఆనుకొని ఉన్న ట్రాన్సాఫారం ప్రమాదకరంగా మారింది. చుట్టూ వ్యాపార సముదాయాలు పక్కన ట్రాన్స్ఫారం తో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఏనాడు ట్రాన్స్ఫారంతో అపాయం ఉంటుందో తెలియని పరిస్థితిలో వ్యాపారం చేసుకుంటున్నారు. రోడ్డు మార్గంలో వెళ్లే ప్రయాణికులు కూడా ట్రాన్స్ఫారం చూసి జంకుతున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో గత నెల ఏప్రిల్ 14వ తేదీన ఆవు మృతి చెందిన వార్త కథనం విశాల భారతి దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు మేల్కొని వచ్చే వర్షాకాలం వరకైనా ఈ పనులు పూర్తి చేయాలని ట్రాన్స్ఫర్ చుట్టూ కంచే వేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.




# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కోసుగోలు చేయాలి

- ఏఐకేఎంఎస్ డిమాండ్

**కంబాలపల్లి, విశాలభారతి:** కోనుగోలు కిందలలో ఉన్న దాన్యంను వెంటనే కాంటాలు పెట్టాలని, తడిసిన దాన్యం ప్రభుత్వం కోసుగోలు చేయాలని, అకాల వర్షాల నుండి రైతాంగాన్ని అదుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ల ఆద్వర్యంలో మహబూబాబాద్ మండలం కంబాలపల్లి జమల్లపల్లి కోసుగోలు కెందాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కామ్రేడ్ హలావత్ లింగన్నలు మాట్లాడుతూ.. అకాల వర్షం వలన కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసి తేమశాతం అధికంగా రావడం వలన కాంటాలు పెట్టడం లేదు టోకెన్ పద్ధతి పేరుతో కాంటాలను ఆపడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ ప్రాంతంలో మరో నాలుగు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తున్నందున తేమశాతం పేరుతో సంబంధం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు పెట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కాంటాలు పెట్టని ఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు లింగంపల్లి లింగన్న జంగిలి సోమనరసన్న లేంకల ఎల్లయ్య కాత్రాల వీరన్న శిరం శెట్టి సత్యం సురేష్ సందు లింగన్న బాలు రత్నం కమటం వెంకన్న లెంకల వెంకన్న సందు రమేష్ ఆలకుంట్ల వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మనం పదేళ్ళు పూర్తి
# ఏపీ, తెలంగాణలో 23న స్పెషల్ షోలు



లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనం'. మే23, 2014న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాదించడంతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యుత్తమ క్లాసిక్ మూవీ గా నిలిచింది. 'మనం' విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ క్లాసిక్ ఎంటర్‌టైనర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. మే23న రెండు తెలుగు రాష్ట్రాలలో 'మనం' స్పెషల్ షోలని ప్రదర్శించబోతున్నారు. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ లో ఇప్పటికే బుకింగ్స్ ఓపెన్ చేశారు. ఈ మ్యాజికల్ అప్డేట్ ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో పంచుకుంటూ #మనం తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చిత్రం. థియేటర్లలో మరోసారి సెలబ్రేట్ చేసుకుందాం' అని ట్వీట్ చేశారు. #మనం నా మనసులో చాలా ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. 10 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడానికి తిరిగి థియేటర్లలోకి తీసుకువస్తున్నందుకు చాలా ఆనందంగా వుంది #ANRLivesOn'' అని హీరో నాగ చైతన్య ట్వీట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మక నిర్మాణంలో, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అక్కినేని మూడు తరాల హీరోలు కలసి తెరపై కనిపించడం ప్రేక్షకుల మనసులో చేరగని ముద్ర వేసింది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ అందించిన ఆల్బమ్ ఎవర్ గ్రీన్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు పదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, ప్రేక్షకులని మరోసారి మెస్మరైజ్ చేయబోతోంది.

# ఫ్యాన్స్ పేజీల్లో కృతి బోల్డ్ లుక్ వైరల్




బాలీవుడ్‌లో కృతి సనోన్ టైమ్ నడుస్తోంది. 'మిమీ' చిత్రంతో జాతీయ అవార్డ్ అందుకోవడమే గాక, ఇటీవల రెండు వరుస బ్లాక్ బస్టర్లను ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. తేరీ వతన్ మే ఐసా ఉల్జా జియా, క్రూ లాంటి చిత్రాలు 100 కోట్ల మైలురాయిని చేరుకున్నాయి. ఈ సినిమాల్లో కృతి నటనపై గొప్ప ప్రశంసలు కురిసాయి. ఇదే హుషారులో కృతి ఫ్యాషన్ గేమ్‌ని ఛేంజ్ చేసింది. మునుపటితో పోలిస్తే మరింత హాట్ ఫోటోషూట్లతో వెబ్ లో విరుచుకుపడుతోంది ఇటీవల కృతి షేర్ చేసిన ఓ ఫోటోషూట్‌లో బోల్డ్ గా చెలరేగిపోయిందంటూ నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్‌గా మారుతోంది. కృతి క్రీమ్ కలర్ టాప్.. కాంబినేషన్ క్రీమ్ కలర్ బాటమ్ ని ధరించి దానిని లాంగ్ కోట్ తో కవరప్ చేసింది. కృతి ఈ డిజైనర్ లుక్ లో టూ బోల్డ్ గా ఉందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ లుక్ కి తగ్గట్టే బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ అంటూ సింపుల్ క్యాప్షన్ ని ఇచ్చి కృతి ట్రెండ్స్ అనే ఇన్‌స్టాలో అభిమానులు వైరల్ చేస్తున్నారు. మరోవైపు కృతి సనోన్ ఇటీవల కొన్ని గట్సీ స్టేట్‌మెంట్లతో ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా పరిశ్రమలో వేతన అసమానత గురించి కొనసాగుతున్న డిబేట్‌లో చేరింది. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పోర్టల్‌తో మాట్లాడుతూ తాను, కరీనా, టబు క్రూ చిత్రంలో నటించినందుకు తమ ప్రతిభకు తగ్గట్టు కాకుండా పరిమితంగా పారితోషికాలు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. హీరోలతో పోలిస్తే తమ పారితోషికం చాలా తక్కువ అని తెలిపింది. నాయికా ప్రధాన చిత్రాలు కాకుండా మేల్ స్టార్లతో సినిమాలు చేసినప్పుడు వారికి పెద్ద పారితోషికాలు ముట్టజెబుతున్నారని కృతి వ్యాఖ్యానించింది. హీరోలతో సినిమాల కోసం ఖర్చు చేసినంతగా మహిళా నటీమణులపై ఖర్చు చేసేందుకు ఎవరూ ఆసక్తిగా ఉండరని కృతి వెల్లడించింది. నాయికా ప్రధాన చిత్రాలపై పెట్టుబడి పెడితే డబ్బు తిరిగి వస్తుందా? అని భయపడుతున్నారని కూడా వ్యాఖ్యానించింది. మహిళా నటీమణుల కంటే మేల్ ఆర్టిస్టులకు పది రెట్లు ఎక్కువ వేతనం లభిస్తుందని కూడా అంది. మేల్- ఫీమేల్ స్టార్ల మధ్య చెల్లింపులో వ్యత్యాసం ఎటువంటి కారణం లేకుండా కూడా భారీగా ఉంది. గడిచిన పదేళ్లలో హిట్టు అన్నదే ఇవ్వని హీరో పారితోషికం మనకంటే పది రెట్లు అధికంగా ఉందని కృతి అంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్‌లతో కలిసి తరుణ్ మన్సుఖాని హౌస్‌ఫుల్ 5 లో నటించనుంది. కాజోల్‌తో కలిసి క్రైమ్ థ్రిల్లర్ 'దో పట్టి'లోను కనిపించనుంది. ఈ చిత్రం బ్లూ బటర్‌ఫ్లై ఫిల్మ్స్ బ్యానర్ లో కృతి నిర్మిస్తోంది. నిర్మాతగా ఇది తనకు తొలి చిత్రం. అంతేకాకుండా వరుణ్ ధావన్ సరసన భేదియా 2 లోను నటించనుంది.



# 'లగ్గం' డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభం

సుభిషి ఎంటర్తైన్మెంట్స్ బ్యానర్ పై వేణు గోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల,. రచన దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే సంభరాన్ని, విందుని, చిందుని, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది పెళ్లి కల్చర్ ఫ్యామిలీ డ్రామా ప్రతి ఒక్కరు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు, కొత్త ఎక్స్పీరియన్స్ కళ్ళముందు ఉంచే ఈ చిత్రం కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు. ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రసాద్ ల్యాబ్ లో ప్రారంభం అయ్యాయి. నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా స్టార్ట్ అయిన ఈ కార్యక్రమంలో సాయి రోనక్ తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# ఇకపై వరుస చిత్రాలు చేస్తాను

**దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్**



ప్రతాని రామకృష్ణగౌడ్... నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, తెలంగాణ ఫిలిం చాంబర్ అధ్యక్షుడిగా తెలుగు చిత్ర సీమకు పరిచయం అక్కర్లేని పేరు. చిత్ర పరిశ్రమకు సంబంధించి ముఖ్యంగా చిన్న నిర్మాతలపాలిట వరంగా మారిన వ్యక్తి. 1992లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆయన 36 సినిమాలను నిర్మించి, 7చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇటీవలకాలంలో దర్శకత్వాన్ని పక్కనపెట్టి, పూర్తిగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ కార్యకలాపాల్లో మునిగిపోయిన ఆయన మరల మెగాఫోన్ పట్టి 'దీక్ష' పేరుతో ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం (మే 18) ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఆ వివరాలు పాఠకుల కోసం.. నాకు చదువుకునే రోజుల నుంచే నటన అంటే పిచ్చి. మా కాలేజీలో 'లంబాడోళ్ల రాందాస్' అనే నాటకం వేశాము. అది నాకు బాగా పేరు తెచ్చిపెట్టింది. అప్పటి నుంచే మిత్రులు నేను నటుణ్ణి కావాలని ప్రోత్సహిస్తూ వచ్చారు. దాంతో నాకు కూడా చిత్రపరిశ్రమలో నిలబడాలనే కోరిక కలిగింది. దాంతో 1992లో పరిశ్రమలోకి అడుగుపెట్టాను. మూడు దశాబ్దాలకు పైగా దర్శక, నిర్మాతగా ఇటీవల కాలంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా ఊపిరి సలపని బాధ్యతల వల్ల దర్శకత్వానికి కొంత గ్యాప్ వచ్చిన మాట వాస్తవమే. ఆ గ్యాప్‌కు బ్రేక్ ఇస్తూ.. కొద్ది రోజుల క్రితమే 'దీక్ష' అనే సినిమాను ప్రారంభించాను. మంచి సబ్జెక్ట్. అలాగే ఈ సినిమా తర్వాత 'లేడీ కబడ్డీ జట్టు' సినిమా చేయబోతున్నాను. దీన్ని 18 లాంగ్వేజ్‌ల్లో చేయాలని, భారీ ప్లాన్ వేస్తున్నాం. దీనికి సంబంధించిన సాంగ్స్ రికార్డింగ్ కూడా పూర్తయ్యింది. మంగ్లీ 2 పాటలు, మధుప్రియ 1 పాట పాడారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. దర్శక, నిర్మాత అన్న ట్యాగ్ నా పేరు ముందు ఉండటమే నాకు ఇష్టం. అలాగే తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు అన్నది అత్యున్నత గౌరవం. కొత్త నిర్ణయం అని కాదుగానీ.. ఇక నుంచి పూర్తి స్థాయిలో నిర్మాణం, దర్శకత్వంపై దృష్టి పెట్టాలని డిసైడ్ అయ్యాను. అందుకే రాబోయే రోజుల్లో బిజీ షెడ్యూల్ ప్లాన్ చేసుకుంటున్నా. ప్రస్తుతం నేను దర్శకత్వం వహిస్తున్న 'దీక్ష' ఒక షెడ్యూల్ పూర్తి చేశాము. వచ్చేవారంలో మరో షెడ్యూల్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత 'లేడీ కబడ్డీ జట్టు'.. ఇలా వరుసగా సినిమాలు చేస్తాను.

# 24న వస్తున్న డర్టీ ఫెలో



శ్రీమతి గుడూరు భద్ర కాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2022 సిమ్రితి హీరో హీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి. యస్. బాబు నిర్మించిన చిత్రం "డర్టీ ఫెలో".ఈ సినిమా మే 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. సంస్థ కార్యాలయం లో ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీ దర్శకులు మల్లిడి వశిష్ఠ ట్రైలర్ ను రిలీజ్ చేసారుర. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో శాంతిచంద్ర చిత్ర దర్శకులు మూర్తి సాయి అడారి మరియు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమా సాంగ్స్ మధుర ఆడియో ద్వారా మార్కెట్లో రిలీజ్ అయ్యాయి. దర్శకులు మల్లిడి వశిష్ఠ మాట్లాడుతూ: శాంతిచంద్ర హీరోగా నటించిన డర్టీఫెలో సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయడం జరిగింది మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మూవీ టిమ్ సభ్యులందరికీ అభినందనలు అని అన్నారు. చిత్ర దర్శకులు మూర్తి సాయి ఆడారి మాట్లాడుతూ : డర్టీ ఫెలో ట్రైలర్ ను దర్శకులు వశిష్ఠ ఆవిష్కరించడం చాలా హ్యాపీగా ఉంది. మే 24న రిలీజ్ అవుతున్న ఈ సినిమాలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయి అని అన్నారు.

# కన్నప్ప'లో కాజల్

దైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్ అంచనాలు పెంచేస్తోంది. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ముగించేసుకోవడం, ఆ తరువాత డార్లింగ్ ప్రభాస్ సెట్‌లోకి రావడం.. ఇలా ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతూనే వస్తోంది. తాజాగా కన్నప్పకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట్లో వైరల్ కాసాగింది. కన్నప్ప చిత్రంలోని ఓ కీలక పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఈ మేరకు నెట్టింట్లో ట్రెండ్ అవుతోంది. ఆల్రెడీ విష్ణు మంచు, కాజల్ కలిసి ఇది వరకు మోసగాళ్లు మూవీని చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇలా మంచు విష్ణు టైటిల్ రోల్‌లో చేస్తోన్న కన్నప్ప చిత్రంలో కాజల్ ఓ కీ రోల్‌ను పోషిస్తున్నారు. కలెక్షన్ కింగ్ డా. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ఎక్కువగా న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ హైద్రాబాదలో జరుగుతోంది. మే 20న కేన్స్‌లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీజర్‌ను లాంచ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.

# 'యావరేజ్ స్టూడెంట్ నాని' బోల్డ్ ఫస్ట్ లుక్

మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలతో పాటు ఆడియెన్స్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే ఈ దర్శకుడు ఇప్పుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ యూత్‌ఫుల్ లవ్, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రమోషన్స్‌ను చిత్రయూనిట్ ప్రారంభించింది. ఈ రోజు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ బోల్డ్ అండ్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఎలాంటి కెమిస్ట్రీ ఉంటుందో అర్థమవుతోంది. స్నేహా మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్‌లు హీరోయిన్లుగా నటించారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.